TGTEL/26/A0320





# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

ఆదివారం ఫిబ్రవరి 22, 2026 | సంపుటి :01 | సంచిక :35 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,


# కాంగ్రెస్‌లో ఏ లిస్టులూ ఉండవ్..

## కేవలం మెరిట్ లిస్టే: సీఎం రేవంత్‌రెడ్డి



- మెరిట్‌కే ప్రాధాన్యత: కాంగ్రెస్‌లో గ్రూపుల వారీగా ఎటువంటి 'లిస్టులు' ఉండవని, కేవలం పనితీరు ఆధారంగా రూపొందించే 'మెరిట్ లిస్టు' ప్రకారమే పదవులు వస్తాయని స్పష్టం చేశారు.
- స్వేచ్ఛా వాతావరణం: పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసే స్వేచ్ఛ ఉందని, విమర్శించినంత మాత్రాన వేధించే సంస్కృతి కాంగ్రెస్‌లో లేదని తెలిపారు.
- నేతల త్యాగాలు: నెహ్రూ కుటుంబం చేసిన ఆస్తుల త్యాగం, ప్రాణత్యాగాలను గుర్తుచేశారు. ప్రజల కోసం రాహుల్ గాంధీ, గతంలో వైఎస్సార్ చేసిన పాదయాత్రల స్ఫూర్తిని వివరించారు.
- పదవుల పంపిణీ: పార్టీ కోసం కష్టపడిన వారికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టికెట్లతో పాటు 60 మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చామని, కష్టపడే కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు.

మిగతాది 2లో

## ఐదేళ్లలో చొరబాటుదారులను దేశం నుంచి తరిమేస్తాం: అమిత్ షా

ఇంటర్నెట్ డెస్క్: నక్సలిజం నుంచి దేశం విముక్తి పొందుతున్నట్లే.. చొరబాటుదారులను ఏరివేయడం కూడా సాధ్యమేనని కేంద్ర మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. అక్రమ వలసదారులను కేవలం ఓటర్ల జాబితా నుంచే కాకుండా..



వివరాలు 2 లో..

## లడ్డూ కల్తీ వ్యవహారంలో చట్టపరంగా చర్యలు: మంత్రి అనిత

నక్కపల్లి: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి దర్శనం, ప్రసాదం.. చాలా సెంటిమెంట్‌తో కూడినవని రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత అన్నారు.



వివరాలు 2 లో..

# అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం



- దేశ రైతులతో పాటు తెలంగాణకూ ముప్పే
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

:కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఇటీవల చేసుకున్న ఒప్పందాల వల్ల తెలంగాణ రైతులతో పాటూ దేశంలోని రైతులు తీవ్ర నష్టానికి గురయ్యే ప్రమాదం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు.

మిగతాది 2లో

# పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నాం



- పాతవస్తువులు ఇస్తే నిత్యావసర వస్తువులు ఇస్తున్నాం
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కూడా బాధ్యతే
- స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రతో చెత్త ఏరివేత చేపట్టాం
- వినుకొండ సభలో సిఎం చంద్రబాబు వెల్లడి

పల్నాడు, గ్రామీణ ప్రాంతాల్లో మార్చి 31 నాటికి చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిదని సీఎం చంద్రబాబు అన్నారు. మండలానికి ఒక స్వచ్ఛరథం ఏర్పాటు చేస్తున్నామని, వారానికి ఒకసారి గ్రామానికి స్వచ్ఛరథం వస్తుందని చెప్పారు. పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించిన ' స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను అందజేశారు. ప్రజావేదిక వద్ద స్టాళ్లను పరిశీలించారు. స్వచ్ఛ రథం వచ్చినప్పుడు పాత వస్తువులు ఇస్తే బదులుగా నిత్యావసరాలు ఇస్తారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు మీకు ఆదాయం వస్తుందని చంద్రబాబు అన్నారు. సరిసరాల పరిశుభ్రతతోనే మన ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. పరిశుభ్రత కోసం మనమంతా కంకణబద్ధులం కావాలన్నారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని 2025 జనవరిలో ప్రారంభించాను. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు సాగుతున్నాయి. 2లో..

## ఈటల రాజేందర్ హౌస్ అరెస్టు



మేడ్చల్: మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డితోపాటు పెద్ద ఎత్తున ఈటల నివాసానికి చేరుకున్న పోలీసులు ఆయన్ను ఇంట్లోనే నిర్బంధించారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ఇంటిమీద దాడి నేపథ్యంలో ఆయన్ని పరామర్శించేందుకు ఈటల రాజేందర్ కామారెడ్డి బయల్దేరారు. ఈ క్రమంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈటలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ప్రభుత్వ వైఖరిని, పోలీసుల తీరును ఈటల తీవ్రంగా ఖండించారు. గుండాయిజం చేస్తూ ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# రాష్ట్రప్రభుత్వ విన్నపాన్ని మన్నించిన సిసిఐ

కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిలు వెంటనే స్పందించారు
పత్తి కొనుగోళ్లు ఈ నెలాఖరు వరకు కొనసాగుతాయి
పత్తి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి
వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావువెల్లడి



మిగతాది 2లో

## తెలంగాణలో ఫిబ్రవరి నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లు



హైదరాబాద్: తెలంగాణలో ఈ నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లు చేయనున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తితో సీసీఐ నిర్ణయం తీసుకుంది.

2 లో

## భక్తుల ఆగ్రహాన్ని ఎదుర్కోలేకే నాటకాలు ఆడుతున్నారు: మంత్రి మండిపల్లి



2 లో

అమరావతి: శ్రీశైలం లడ్డూలోనూ కల్తీ నెయ్యి సరఫరా చేసి భక్తుల విశ్వాసాన్ని వైకాపా వొమ్ముచేసిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం ఫిబ్రవరి 22, 2026

# సంపాదకీయం

## ఐఆర్‌డీఎస్ ఒక జాతీయ అవసరం!

భారతదేశ అభివృద్ధి ప్రణాళికలు ఎంత విశాలంగా, సమగ్రంగా రూపొందించినా అవి క్షేత్రస్థాయిలో ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. కేంద్రం, రాష్ట్రాలు వేల కోట్ల రూపాయలతో అమలు చేస్తున్న గ్రామీణాభివృద్ధి పథకాలు కాగితాలపై అద్భుతంగా కనిపిస్తున్నా గ్రామాల్లో వాస్తవ పరిస్థితుల్లో ఆశించిన మార్పును తీసుకురాలేక పోతున్నాయి. ప్రభుత్వ పథకాలు గ్రామాలకు చేరుతున్నాయి గానీ, వాటి అమలు, పర్యవేక్షణ, మూల్యాంకనం, ప్రజలకు కలిగే ప్రత్యక్ష ప్రయోజనం విషయంలో అనేక లోపాలు కనిపిస్తున్నాయి. దీనికి మూలకారణం గ్రామీణాభివృద్ధికి అంకితమైన ప్రత్యేక పరిపాలనా సేవ లేకపోవడమే.దేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు ప్రధానంగా ఐఏఎస్ అధికారులకు లేదా ఇతర కేంద్ర, రాష్ట్ర సేవల అధికారులకు అదనపు బాధ్యతలుగా అప్పగిస్తున్నారు. ఒక అధికారికి రెవెన్యూ, అభివృద్ధి, ఎన్నికలు, శాంతిభద్రతలు వంటి అనేక బాధ్యతలుండగా, గ్రామీణాభివృద్ధి మరో అదనపు అంశంగా మారుతోంది. ఫలితంగా ఇది తాత్కాలిక పరిపాలనా బాధ్యతగా మిగులుతోంది. గ్రామీణాభివృద్ధి అనేది అత్యంత సున్నిత, విస్తృతమైన ప్రజల జీవితాలతో నేరుగా ముడిపడిన రంగం. దీనికి ప్రత్యేక శిక్షణ, దీర్ఘకాలిక దృష్టి, క్షేత్రస్థాయి అనుభవం, స్థానిక అవసరాలపై లోతైన అవగాహన కలిగిన అధికారుల సేవలు అత్యవసరం.

1993లో అమలులోకి వచ్చిన 73వ రాజ్యాంగ సవరణ భారతదేశ ప్రజాస్వామ్యంలో ఒక మైలురాయి. దీంతో పంచాయతీరాజ్ సంస్థలను స్థానిక స్వయంపాలనా సంస్థలుగా గుర్తించి, గ్రామీణ ప్రజాస్వామ్యానికి రాజ్యాంగ హోదా కల్పించారు. ఈ సవరణలో భాగంగా 11వ షెడ్యూల్‌లో పేర్కొన్న 29 అంశాలు గ్రామ పంచాయతీలకు బదలాయించి విధులు, నిధులు, సిబ్బంది వికేంద్రీకరణను అమలు చేయాల్సి ఉంది. అయితే ఈ సవరణ అమలై మూడు దశాబ్దాలు గడిచినా అనుకున్న లక్ష్యం సిద్ధించలేదు. చాలా రాష్ట్రాల్లో పంచాయతీరాజ్ సంస్థలు పేరుకే స్వయంపాలనా సంస్థలుగా మిగిలిపోయాయి. విధులు అప్పగించకపోవడం, నిధులపై రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ కొనసాగడం, సిబ్బంది ఇతర శాఖలకు లోబడి ఉండడం వంటి కారణాల వల్ల పంచాయతీలు స్వతంత్రంగా పనిచేయలేకపోతున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో భారతీయ గ్రామీణ అభివృద్ధి సర్వీస్ (ఐఆర్‌డీఎస్) ఏర్పాటు చేయడం ద్వారా 73వ రాజ్యాంగ సవరణ లక్ష్యాన్ని సాధించవచ్చు. ఈ అధికారులు ప్రత్యేకంగా గ్రామీణాభివృద్ధి కోసం శిక్షణ పొందినవారుగా, పంచాయతీ, మండల, జిల్లా స్థాయిల్లో పనిచేస్తూ విధులు, నిధులు, సిబ్బంది వికేంద్రీకరణను సమర్థవంతంగా అమలు చేయగలరు. స్థానిక ప్రజల అవసరాలు, సమస్యలు, వనరులు గుర్తించి, వాటికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించడం ఐఆర్‌డీఎస్ ద్వారా సాధ్యమవుతుంది.

గ్రామీణాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, ఉపాధి, కార్యక్రమాల సమన్వయం, మౌలిక వసతుల అభివృద్ధి, నిర్వహణ, ప్రభుత్వ పథకాల అమలు, పర్యవేక్షణ, మూల్యాంకనం వంటి వాటిని ఐఆర్‌డీఎస్ ద్వారా బాధ్యతాయుతంగా అమలుచేసే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం విభిన్న శాఖల మధ్య చీలిపోయిన బాధ్యతలు ఐఆర్‌డీఎస్ ద్వారా ఒకే వ్యవస్థలోకి రావడంతో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు స్పష్టత లభిస్తుంది. వికసిత భారత్ వంటి జాతీయ లక్ష్యాలు, వీబీజీరామ్‌జీ వంటి గ్రామీణ ఉపాధి, ఆర్థిక స్వావలంబన పథకాలు విజయవంతం కావాలన్నా కూడా ఈ ఐఆర్‌డీఎస్ వ్యవస్థ అవసరం.

గ్రామీణ ప్రాంతాల్లో పెరుగుతున్న నిరుద్యోగం, నగరాల వైపు యువత వలసలు, వ్యవసాయంపై ఆధారపడే కుటుంబాల ఆదాయ అస్థిరత, పథకాల అమలులో లోపాలు-- ఒక విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక పరిపాలనా సేవ లేకుండా దేశాభివృద్ధి సాధ్యం కాదు. పంచాయతీరాజ్ వ్యవస్థ ఆర్థికంగా, పాలనాపరంగా బలపడాలంటే ఐఆర్‌డీఎస్ అత్యవసరం. అందువల్ల కేంద్ర ప్రభుత్వం దీనిని ఏర్పాటు చేసి 73వ రాజ్యాంగ సవరణలో ఊహించిన విధంగా పంచాయతీరాజ్‌కు ప్రాణం పోయాల్సి ఉంటుంది.

## పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నాం

మొదటి పేజీ తరువాయి

పచ్చదనం- పరిశుభ్రత, నీరు-మీరుతో ప్రజల వద్దకు వస్తున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటాం. నేను సీఎంగా వచ్చేనాటికి 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. దానిని క్రమంగా తొలగిస్తున్నాం. వర్షాలు పడినప్పుడు భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడింది. కలుషిత నీళ్లు తాగితే డయేరియా వంటి అనేక సమస్యలు వస్తాయి. ప్రజలకు స్వచ్ఛమైన నీరు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టాం అని వివరించారు.

ప్రతి నెల మూడో శనివారం ఎక్కడ ఉన్నా కార్యక్రమానికి హాజరువుతున్నా. మున్సిపాలిటీల్లో ఇంటింటికి వెళ్లి చెత్తను వంద శాతం సేకరిస్తున్నారు. మార్చి 31 నాటికి గ్రామిణ ప్రాంతాల్లోనూ చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిది. రాబోయే రోజుల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొస్తుంది. ఇప్పటికే 'సూపర్ సిక్స్' హిట్ అయ్యింది. 'పేదల సేవలో' కార్యక్రమం కింద మొదటి తేదీనే ఇంటింటికి వస్తున్నాం. ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద డబ్బులు ఇస్తున్నాం. ప్రతి ఎకరాకు నీళ్లిస్తున్నాం అన్నారు. గిట్టుబాటు వచ్చే పంటలు వేయిస్తున్నాం. రైతులకు టెక్నాలజీ అలవాటు చేస్తున్నాం. అగ్రికల్చర్ నిపుణులను అందుబాటులో ఉంచుతున్నాం. రైతాంగం టెక్నాలజీని అందిపుచ్చుకుంటోంది. మైక్రో ఇరిగేషన్, బిందుసేద్యం తదితర కార్యక్రమాలను నేనే ప్రారంభించానని వివరించారు. వారసత్వంగా వచ్చే పంటలే పండిస్తే ఆదాయం లేకుండా ఇబ్బందులు వస్తున్నాయి. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నాం. ప్రతి ఒక్కరికీ అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో రూ.5కే భోజనం పెడుతున్నాం. మెరుగైన జీవన ప్రమాణాల కోసం పీ4 కార్యక్రమం తీసుకొచ్చాం. ఆదాయం పెంచే మార్గాలను నేర్పించి వారిని ఆదుకుంటున్నాం అని అన్నారు. కొత్త విషయాలు నేర్చుకునేందుకు ముందుంటా. ఆదాయానికి చిరునామాగా మన రాష్ట్రం ఉండాలి. దేశానికి, రాష్ట్రానికి ఎవరు మంచి చేస్తున్నారనేది ప్రజలు గమనించాలి. ఢిల్లీలో జరిగిన ఏఐ సమిట్‌కు కాంగ్రెస్ వాళ్లు ఆటంకం కలిగించారు. నిన్న ఢిల్లీలో కాంగ్రెస్ కార్యకర్తల వైఖరి చూసి చాలా బాధపడ్డా. దేశానికి ఎంతో మేలు చేసే కార్యక్రమాలకు అండగా నిలవాలని చంద్రబాబు అన్నారు.

## రాష్ట్రప్రభుత్వ విన్నపాన్ని మన్నించిన సిసిఐ

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనసాగనున్న పత్తి కొనుగోళ్లు కొనసాగుతాయని, ఈ అవకాశాన్ని పత్తిరైతులు వినియోగించుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. తమ అభ్యర్థన మేరకు పత్తి కొనుగోళ్లను ఫిబ్రవరి నెలాఖరు వరకు సీసీఐ పొడిగించిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలని ఇప్పటికే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను కోరినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. పొడిగించిన గడువును వినియోగించుకొని పత్తిని అమ్ముకోవాలని పత్తి రైతులను మంత్రి తుమ్మల కోరారు.రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు, రాష్ట్రంలోని పత్తి రైతులకు ఇబ్బంది కలగకుండా, ఫిబ్రవరి నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లను కొనసాగించాలని సీసీఐ అంగీకరించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. రైతుల ప్రయోజనాలను ప్రాధాన్యంగా తీసుకొని కొనుగోళ్ల గడువును పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం మరియు సీసీఐ దృష్టికి తీసుకెళ్లగా, వారు సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఈ సీజన్‌లో పత్తి సాగు ఆలస్యంగా ప్రారంభమవడంతో దిగుబడులు కూడా ఆలస్యంగా మార్కెట్‌కు వస్తున్నాయి. ఈ వాస్తవ పరిస్థితిని కేంద్రానికి వివరిస్తూ కొనుగోళ్ల గడువును పొడిగించాలని మంత్రి గారు కోరారు. అలాగే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తో రాష్ట్ర పరిస్థితిని వివరించి, రైతులకు నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం 45.32 లక్షల ఎకరాలలో పత్తిని సాగు చేయగా, 28.29 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అవుతుందని అంచనా వేయడం జరిగింది. ఇప్పటివరకు 8,80,053 మంది రైతుల నుంచి రూ.12,823 కోట్ల విలువైన 16.15 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని సీసీఐ కొనుగోలు చేసింది. అదేవిధంగా ఇప్పటివరకు మార్కెట్ ద్వారా 2.24 లక్షల మెట్రిక్ టన్నుల నాణ్యత ప్రమాణాలు లేని పత్తిని కోనుగోలు చేయడం జరిగింది. అయినప్పటికీ రాష్ట్రంలో ఇంకా 9.99 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి రైతుల వద్ద ఉందని మార్కెటింగ్ అధికారులు అంచనా వేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం కొత్తగా తీసుకొచ్చిన కపాస్ కిసాన్ పై మొదట రైతులు మరియు జిన్నర్ల నుండి వ్యతిరేకత వచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన యాప్ కి రాష్ట్ర ప్రభుత్వం సపోర్టు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దీంతో ఈ యాప్ ద్వారా రైతులు క్యూలలో నిలబడే అవకాశం లేకుండా, సమయపాలన పాటిస్తూ, రైతులకు దగ్గరలోని పత్తి కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకునే అవకాశం కలగడంతో పాటు, పత్తి కొనుగోళ్లను రెగ్యులేట్ చేస్తూ, పారదర్శకంగా కొనుగోళ్లను చేపట్టే వెసులుబాటు కలిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో రైతులకు సమయానికి ఎరువుల పంపిణీకి తమ సర్కారు మొబైల్ యూరియా బుకింగ్ యాప్ ని తీసుకొచ్చిందన్నారు. తద్వారా యూరియా బ్లాక్ మార్కెటింగ్ అరికట్టడంతో పాటు అధిక నిల్వలను నియంత్రిస్తూ పారదర్శక పంపిణీ వ్యవస్థ అమల్లోకి వచ్చిందన్నారు. పంట పూర్తిగా మార్కెట్‌కు రాకముందే సీసీఐ వారు పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తారనే సమాచారంతో రైతుల్లో ఆందోళన నెలకొందని, నాణ్యమైన పత్తిని ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందనే భయం రైతుల్లో ఉన్న నేపథ్యంలో, మరో 30 రోజులు కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలని మంత్రి తుమ్మల సీసీఐను ప్రత్యేకంగా కోరారు. రాష్ట్రంలోని ప్రతి పత్తి రైతు తన పంటను పూర్తిగా విక్రయించే వరకు కొనుగోలు కేంద్రాలను తెరిచి ఉంచాలని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సీసీఐ సీఎండీ శ్రీ లలిత్ కుమార్ గుప్తా మరియు కేంద్ర వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి సంజయ్ కుమార్‌లకు మంత్రి ఆదేశాలతో వ్యవసాయశాఖ సెక్రటరీ లేఖ రాశారు. ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనుగోళ్ల గడువు పొడిగించడంతో రైతులకు ఉపశమనం లభించిందని మంత్రి తెలిపారు. పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకొని రైతులు సమీపంలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకువచ్చి మద్దతు ధరకు విక్రయించుకోవాలని మంత్రి కోరారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

## తెలంగాణలో ఫిబ్రవరి నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో ఈ నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లు చేయనున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తితో సీసీఐ నిర్ణయం తీసుకుంది. జాయింట్ సెక్రెటరీ, కేంద్ర జౌళిశాఖకి రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి నిన్న లేఖ రాశారు. పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలని ఇప్పటికే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని మంత్రి తుమ్మల కోరారు. కేంద్ర ప్రభుత్వం, సీసీఐ నిర్ణయంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.

## భక్తుల ఆగ్రహాన్ని ఎదుర్కోలేకే నాటకాలు ఆడుతున్నారు: మంత్రి మండిపల్లి

మొదటి పేజీ తరువాయి

విజయ డెయిరీని కాదని రాజేష్ కార్పొరేషన్ ద్వారా కల్తీనెయ్యి సరఫరా చేయడం పాపమన్నారు. బ్రహ్మోత్సవాల్లో అలజడి సృష్టించేందుకు కుట్రలు పన్నిన వారిని వదిలిపెట్టేది లేదన్నారు. భక్తుల ఆగ్రహాన్ని ఎదుర్కోలేకే ఆ పార్టీ నేతలు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. దేవాలయాల పవిత్రతను కాపాడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భక్తుల విశ్వాసంతో చెలగాటమాడిన వైకాపాకు ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు.

## లడ్డూ కల్తీ వ్యవహారంలో చట్టపరంగా చర్యలు: మంత్రి అనిత

మొదటి పేజీ తరువాయి

అలాంటి స్వామివారిని అడ్డుపెట్టుకొని వైకాపా నేతలు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. వైకాపా నాయకులకు దేవుడంటే ఏమాత్రం భయం, భక్తి లేదన్నారు. రాజకీయాలు చేసేందుకు దేవుడిని వాడుకోవడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నక్కపల్లి పరిధిలోని ఉపమాకలో మంత్రి మీడియాతో మాట్లాడారు."లడ్డూలో కల్తీ జరిగిందని నివేదికలో స్పష్టమైంది. ఈ విషయాన్ని వైవీ సుబ్బారెడ్డి కూడా అంగీకరించారు. లడ్డూల కల్తీ వ్యవహారంలో రూ.240 కోట్ల అవినీతి జరిగింది. బాబాయ్ హత్య, కోడి కత్తి వ్యవహారాల్లోనూ ఈ విధంగానే రాజకీయాలు చేశారు. చెప్పులు వేసుకుని దేవుడి చిత్రపటాలు తీసుకొని అసెంబ్లీలోకి వచ్చారు. చెప్పులు వేసుకొని వచ్చినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తామన్నారు. మేము వీడియోలు కూడా రిలీజ్ చేశాం. నిరూపించాం.

## కాంగ్రెస్‌లో ఏ లిస్టులూ ఉండవ్..

మొదటి పేజీ తరువాయి

అనంతగిరి: కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసినవాళ్లమవుతామన్నారు. ఎన్నికలకు సమగ్ర సన్నద్ధత, ప్రజలతో అనుసంధానమే లక్ష్యంగా తెలంగాణ, ఏపీకి చెందిన డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

" మోతీలాల్ నెహ్రూ దేశం కోసం రూ.వేల కోట్ల ఆస్తులను త్యాగం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారు.

నేను పీసీసీ అధ్యక్షుడిని అయ్యే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉండేది. పార్టీలోనూ కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నాను. నేతలందరినీ కలిసి నా ఆలోచన చెప్పి.. అందర్నీ ఒప్పించాను. అందరం కృషి చేయడంతో పార్టీ ఓటింగ్ పెరిగింది. డీసీసీ అధ్యక్షులుగా బాగా పని చేసిన వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చాం. ఎమ్మెల్యే టికెట్లు పొందలేని వారికి ఎమ్మెల్సీలు ఇచ్చాం. పార్టీ కోసం కృషి చేసిన మరో 60 మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చాం. పార్టీలో అందరి పనితీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుంది. పార్టీలో ఏ లిస్టులకు చోటు లేదు.. కేవలం మెరిట్ లిస్టు ప్రకారమే అవకాశాలు వస్తాయి. డీసీసీ పదవి ఎంతో విలువైనది.. వచ్చిన అవకాశం దుర్వినియోగం చేసుకోవద్దు. డీసీసీ నుంచి పీసీసీ కావొచ్చు. ఎమ్మెల్యే కావొచ్చు.. ఎంపీ కావొచ్చు.. సీఎం కావొచ్చు" అని రేవంత్ రెడ్డి అన్నారు.

## అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం



మొదటి పేజీ తరువాయి

అమెరికాలో సాగవుతున్న జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి వంటి పంటలను భారతదేశంలోకి ఎలాంటి టాక్స్ లేకుండా అనుమతించడం వల్ల మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న రైతులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు ప్రమాదంలో పడతారని తెలిపారు. మన దేశంలో కూడా అన్నదాతలు మొక్కజొన్న, జొన్న, సోయాబీన్, పత్తి పంటలని ఎక్కువగా పండిస్తూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. అమెరికా దేశం నుంచి ఈ పంటలను దిగుమతి చేసుకోవడం వల్ల తెలంగాణలో ఉన్న రైతులంతా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో రైతులకు సంబంధించిన ఓ కార్యక్రమానికి హరీశ్‌రావు ఇవాళ (శనివారం) హాజరయ్యారు. వివిధ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయం చేస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న యాంత్రిక పరికరాలను ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ సర్కార్ రైతు భరోసా రావడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. కేవలం 12 గంటల పాటే విద్యుత్ సరఫరా ఇస్తున్నారని, ఎరువులు సకాలంలో అందడం లేదని చెప్పుకొచ్చారు. అన్నదాతల సమస్యలను త్వరలో జరిగే రాష్ట్ర బ్జడెట్ సమావేశాల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేసే రైతులకు వ్యవసాయ పనిముట్లు, డ్రోన్లు, ట్రాక్టర్లు సబ్సిడీకి ఇచ్చే విధంగా బ్జడెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఐదేళ్లలో చొరబాటుదారులను దేశం నుంచి తరిమేస్తాం: అమిత్ షా

మొదటి పేజీ తరువాయి

దేశం నుంచే తొలగిస్తామన్నారు. రాబోయే ఐదేళ్లలో ఈ పనిని పూర్తి చేస్తామని చెప్పారు. అస్సాంలోని కామ్‌రూప్‌లో పోలీస్ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఓ సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. చొరబాటుదారుల ఆక్రమణల నుంచి విడిపించిన స్థలంలోనే ఈ కొత్త క్యాంపస్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు."చొరబాటుదారులను వారు ఆక్రమించిన స్థలాల నుంచి తరిమికొట్టినంత మాత్రాన సమస్య తీరిపోదు. వారు మరోచోట స్థిరపడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వారిని మొత్తంగా దేశం నుంచే బయటకు పంపించాలి. అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ (ఝుష్ట్రబశ్రీ +ఝఅసష్ట్రఱ) చెప్పారు. కానీ.. కాంగ్రెస్ ఆ పని చేయబోదు. ఎందుకంటే వారే ఆ పార్టీకి ఓటు బ్యాంకు" అని అమిత్ షా (ూఎఓ ూష్ట్రఝష్ట్ర) ఆరోపించారు. చొరబాటుదారులను రక్షించాలనే హస్తం పార్టీ (జశీఅస్ట్రతీవంం) విధానాలు.. అస్సాంకు ముప్పుగా మారాయని విమర్శించారు. ఒకవేళ వారిపై చర్యలు తీసుకునే విషయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటే.. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ విషయాన్ని పొందుపర్చాలని సవాల్ విసిరారు.

# ఏపీ హైకోర్టు నిర్మాణంలో రికార్డ్

**భారతీయ వెలుగు ప్రతినిధి అమరావతి**

ఆంధ్రప్రదేశ్ నవరాజధాని అమరావతిలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఐకానిక్ హైకోర్టు భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. నిర్మాణంలో అత్యంత కీలకమైన రాఫ్ట్ ఫౌండేషన్ పనుల్లో భాగంగా తాజాగా 15,000 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత నార్మన్ ఫోస్టర్ అండ్ పార్ట్నర్స్ రూపొందించిన డిజైన్లతో ఈ భవనం రూపుదిద్దుకుంటోంది.

ఈ భారీ నిర్మాణ ప్రక్రియను ఏపీసీఆర్డీఏ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. పని వేగవంతం చేసేందుకు క్షేత్రస్థాయిలో 8 అత్యాధునిక బూమ్ ప్రెజర్ మిషన్లు, దాదాపు 600 మందికి పైగా నైపుణ్యం కలిగిన కార్మికులు అహర్నిశలు శ్రమిస్తున్నారు. బేస్మెంట్ ప్లస్ గ్రౌండ్ ప్లస్ 7



అంతస్తుల నమూనాలో నిర్మిస్తున్న ఈ భవనానికి పటిష్టమైన పునాది వేసేందుకు ఇంజనీర్లు అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్నారు.

మిగిలిన ర్యాఫ్ట్ ఫౌండేషన్ పనులను ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏప్రిల్ నాటికి రాఫ్ట్ ఫౌండేషన్ పనులు పూర్తిగా పూర్తయితే, భవన పైనిర్మాణం మరింత వేగంగా సాగడానికి మార్గం సుగమం అవుతుంది. మొత్తం 21 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ భవనంలో 52 కోర్టు హాళ్లు ఉండనున్నాయి. చీఫ్ జస్టిస్ కోర్టు ఎనిమిదో అంతస్తులో ఉండేలా ప్రత్యేకంగా డిజైన్ చేశారు.

అమరావతిలోని ఏడు ఐకానిక్ కట్టడాలలో హైకోర్టు అత్యంత కీలకమైనది. ఈ ప్రాజెక్టు కోసం సుమారు 45,000 టన్నుల స్టీల్‌ను వినియోగిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు ప్రకారం 2027 చివరి నాటికి ఈ శాశ్వత హైకోర్టు భవనాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి యంత్రాంగం కృషి చేస్తోంది.

# విద్యార్థుల ప్రతిభ ప్రదర్శనపై పేరెంట్ - టీచర్ సమావేశం

**భారతీయ వెలుగు ఫిబ్రవరి 21**

షాబాద్ మండలం, ప్రాథమిక పాఠశాల మన్మర్రి లో విద్యార్థుల తల్లిదండ్రులు,మరియు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి, విద్యార్థుల ప్రగతి పనితీరును తల్లిదండ్రులకు వివరించడం జరిగింది.ఈ సమావేశంలో విద్యార్థులు తెలుగు,ఇంగ్లీష్,మరియు గణిత అంశాలకు సంబంధించి భాష, న్యూమరాసి,పద్య, మరియు గద్య రూపంలో కొన్ని ప్రతిభ పఠన నైపుణ్యాలను తల్లిదండ్రుల సమక్షంలో ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ... ప్రభుత్వ బడులలో చదువుకునే విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు దీటుగా పోటీపడి చదువుతున్నారని, ఉపాధ్యాయులు తరగతిలో బోధించే అంశాలను ఇంటిదగ్గర విద్యార్థులు చదువుతున్నారా లేదా అనే విషయాన్ని తల్లిదండ్రులు పర్యవేక్షించాలని, తల్లిదండ్రులు వారి పిల్లల కోసం ఇంటిదగ్గర కొంత సమయం కేటాయించి వారి యొక్క చదువులను క్షుణ్ణంగా పరిశీలించాలని, విద్యార్థుల చదువుల పట్ల ఎలాంటి సందేహాలున్న పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులను



కలవాలని, విద్యార్థుల చదువులకు సంబంధించిన అంశాల పట్ల చర్చించాలని,ప్రతి ఇంట్లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ కార్నర్ ఏర్పాటు చేయాలని తెలపడం జరిగింది. పరీక్షలు సమీపిస్తునందున విద్యార్థులు ఇంటిదగ్గర ఆటలు తగ్గించి పాఠశాలలో నేర్చుకున్న



అంశాలను ఇంటిదగ్గర తిరిగి చదవాలని తెలపడం జరిగింది.ఈ సమావేశంలో గ్రామ ప్రథమ పౌరులు లాలాపేట బందెయ్య,వార్డ్ సభ్యులు, రాములు,వెంకటేష్, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు,అనురాధ, మమత, రాధిక,కొమరమ్మ,
మానెమ్మ,హారిక,ఈదయ,సతీష్,శంకరయ్య, నరసింహులు, బీరయ్య లక్ష్మి,మాధవి,మరియు ఉపాధ్యాయులు, వెంకటమ్మ,శ్రీలత చంద్రకళ,పాఠశాల సిబ్బంది శ్యామలమ్మ,మల్లమ్మ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# పశ్చిమ బెంగాల్‌లో విద్యార్థుల పైకి తుపాకీ

» **కాల్పులు జరిపిన ఉపాధ్యాయుడు**
» **తన ఇంటి పక్కన ఖాళీ స్థలంలో విద్యార్థులు ఆడుకుంటుండగా ఘటన**
» **బంతి పలుమార్లు ఇంటి గోడను, తలుపును తాకడంతో ఆగ్రహం చెందిన ఉపాధ్యాయుడు**
» **ఇంటి పైకి వెళ్లి విద్యార్థుల పైకి కాల్పులు**

**భారతీయ వెలుగు ప్రతినిధి పశ్చిమబెంగాల్**

పశ్చిమ బెంగాల్‌లో ఒక ఉపాధ్యాయుడు కాల్పులు జరిపిన ఘటనలో ఒక విద్యార్థికి

గాయాలయ్యాయి. కాల్పుల ఘటనకు సంబంధించి పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ముర్షిదాబాద్ జిల్లాలో తన ఇంటి బయట ఆడుకుంటున్న స్కూల్ విద్యార్థులపై ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కాల్పులు జరపడం కలకలం రేపింది.



బనిపూర్ గ్రామంలో సమీర్ అనే ఉపాధ్యాయుడి ఇంటి పక్కన ఖాళీ స్థలం ఉంది. శుక్రవారం మధ్యాహ్నం పది పన్నెండు మంది విద్యార్థులు రోజులాగే ఆ ఖాళీ స్థలంలో క్రికెట్, ఫుట్‌బాల్ ఆడుకుంటున్నారు. విద్యార్థులు ఆడుకుంటుండగా బంతి సమీర్ ఇంటి తలుపుకు, గోడలకు పలుమార్లు తాకింది. దీంతో ఆగ్రహం చెందిన సమీర్ తన తుపాకీతో మైదానంలో ఆడుతున్న పిల్లల పైకి ఆరు రౌండ్ల కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఒక విద్యార్థికి గాయాలయ్యాయి

తాము మైదానంలో ఆడుకుంటున్న సమయంలో బంతి సమీర్ ఇంటి గోడను తాకిందని, దీంతో ఆగ్రహం చెందిన ఉపాధ్యాయుడు తమ పైకి కాల్పులు జరిపాడని ఓ విద్యార్థి మీడియా ప్రతినిధులతో చెప్పాడు. తన ఇంటి పై అంతస్తుకు వెళ్లి అక్కడి నుంచి కాల్పులు జరిపాడని చెప్పాడు. ఒక బుల్లెట్ తన స్నేహితులలో ఒకరికి తగిలిందని చెప్పాడు. స్థానికులు విద్యార్థిని సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు వెల్లడించాడు.

విషయం తెలియగానే రఘునాథ్ గంజ్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుడిని శుక్రవారం రాత్రి అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుడు ఒమర్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థి ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు తెలిపారు.

# 'ఏఐ'ని అదుపుచేసి ముందుకు వెళ్లాలి..

» **మానవ సంబంధాలు మంటగలిసిపోతాయేమో:**
» **వెంకయ్యనాయుడు ఆందోళన**
» **విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉండకుండా ఏఐని కట్టడి చేయాలన్న మాజీ ఉప రాష్ట్రపతి**
» **మన కట్టు, బొట్టుకు ప్రాధాన్యత ఇవ్వాలన్న వెంకయ్యనాయుడు**
» **భారత్ విశ్వగురువు అయినా ఏ దేశం మీదా దండయాత్ర చేయలేదన్న వెంకయ్యనాయుడు**

**భారతీయ వెలుగు ప్రతినిధి విజయవాడ**

కృత్రిమ మేధ(ఏఐ)ని అదుపుచేసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. ఏఐ వస్తే మానవ సంబంధాలు మంటగలిసిపోతాయేమోననే భయం తనకు ఉందని అన్నారు. విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉండకుండా ఏఐని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. విజయవాడలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన పూర్వ విద్యార్థుల సంఘం స్వర్ణోత్సవ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశాన్ని, మాతృభాషను, చదువుకున్న విద్యా సంస్థను, గురువులను మరిచిపోకూడదని అన్నారు. మన కట్టు, బొట్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని, తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని అన్నారు. యువత పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. మన పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలని భావితరాలకు అందించాలని వ్యాఖ్యానించారు.

భారత్ విశ్వగురువు అయినప్పటికీ ఏ దేశం మీదా దండయాత్ర చేయలేదని గుర్తు చేశారు. భారత్ సత్తాను ప్రపంచ వేదికల మీద మన వారు చాటుతున్నారని ప్రశంసించారు. కులం కంటే గుణం మిన్న అనే విషయాన్ని అందరూ గుర్తించాలని అన్నారు. డిగ్రీల కంటే పరిజ్ఞానం ముఖ్యమని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాంకేతికతకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.

భవిష్యత్తులో చాలా రంగాల్లో ఉద్యోగాలు పోయే అవకాశం ఉందని, దీని గురించి మాట్లాడాల్సిన అవసరం ఉందని వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లో నాయకులు బూతులు విపరీతంగా మాట్లాడుతున్నారని, గత ఎన్నికల్లో బూతులు మాట్లాడిన వారు ఓడిపోయారని వెల్లడించారు. సమాజం కూడా అలాంటి వాళ్లను బహిష్కరించాలని హితవు పలికారు. రామాయణాన్ని అన్ని పాఠ్యపుస్తకాల్లో పొందుపరచాలని అన్నారు.

తల్లిదండ్రులు, ఇంట్లోని పెద్దలు తమ పిల్లలకు ఎక్కువ సమయం కేటాయించాలని వెంకయ్యనాయుడు సూచించారు. విద్యార్థులు, యువత ప్రతి దానికి గూగుల్ మీద ఆధారపడుతున్నారని, కానీ వారు దీనిని పక్కన పెట్టి బుర్రకు పని చెప్పాలని సూచించారు.

# డాక్టర్ విఠల్ జోషికి మహాకవి పంపన భాషా సేవ విశిష్ట పురస్కారం ప్రధానం

**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 21:**

అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్షరయాన్ విమెన్ రైటర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం బేగంపేట లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కన్నడ సాహిత్య పరిషత్ తెలంగాణ అధ్యక్షుడు డాక్టర్ విఠల్ జోషి కి మహాకవి పంపన భాషా సేవా విశిష్ట పురస్కారాన్ని మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు ప్రధానం చేశారు. కన్నడ, తెలుగు భాషాభివృద్ధికి విఠల్ జోషి అందిస్తున్న సేవలను గుర్తించి మహాకవి పంపన భాషా సేవ విశిష్ట పురస్కారాన్ని




అందజేసినట్లు అక్షరయాన్ విమెన్ రైటర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు అయినంపూడి శ్రీలక్ష్మీ తెలిపారు. అవార్డు అందుకున్న అనంతరం విఠల్ జోషి మాట్లాడుతూ.. తెలుగు, కన్నడీయులను మరింతగా ఐక్యం చేయడానికి ఈ అవార్డు దోహదపడుతుందని పేర్కొన్నారు. అవార్డును అందుకోవడంతో తన బాధ్యతను మరింత పెంచినట్లయిందని ఆయన అన్నారు. భవిష్యత్ లో కన్నడ, తెలుగు భాషల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# శివాజీ మహారాజ్ స్ఫూర్తితో మార్మోగిన మాధవీ నగర్...

» **ముఖ్యఅతిథిగా పాల్గొన్న కంచి మహేందర్ ...**

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



స్వరాజ్య స్థాపకుడు, అపార ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మాధవీ నగర్‌లో యువత ఉత్సాహం నడుమ అట్టహాసంగా శోభాయాత్ర నిర్వహించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహోత్సవ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు కంచి మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని యువతకు స్ఫూర్తిదాయక సందేశం అందించారు.

ఈ సందర్భంగా కంచి మహేందర్ మాట్లాడుతూ, శివాజీ మహారాజ్ జీవితం దేశభక్తి, ధర్మరక్షణ, స్వాభిమానం మరియు పరిపాలనా నైపుణ్యాలకు చిరస్మరణీయ నిదర్శనమని పేర్కొన్నారు. యువత, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. శివాజీ మహారాజ్ చూపిన స్వరాజ్య మార్గం నేటి తరానికి కూడా దిశానిర్దేశం చేస్తుందని ఆయన అన్నారు.

శోభాయాత్రలో యువత భారీ సంఖ్యలో పాల్గొని దేశభక్తి నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని అసోసియేషన్ సభ్యులు రాజు, కిరణ్, నరేష్, మణికంఠ ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమం ద్వారా యువతలో దేశభక్తి, ఐక్యత మరియు సామాజిక బాధ్యతపై చైతన్యం పెంపొందిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. మాధవీ నగర్‌లో జరిగిన ఈ శోభాయాత్ర విశేష స్పందనను రాబట్టింది.

# ధూళిపాల కుటుంబ వివాహ వేడుకలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు...





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

గాజులరామారంలోని సత్య గౌరీ కన్వెన్షన్ లో నిర్వహించిన ధూళిపాల కుటుంబ వివాహ వేడుకలకు పూర్ణచంద్రరావు గుప్తా ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారి కుమార్తె అలేఖ్య, అల్లుడు సన్నిత్‌ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను అభినందించారు. నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని హృదయపూర్వకంగా ఆశీర్వదించారు.

# మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన పురంధర్ రెడ్డి...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరిని మహబూబ్ నగర్ జిల్లాలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి, శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు. మక్తల్ నియోజకవర్గం కు చెందిన రవీందర్ రెడ్డి దంపతులు కుమార్తె వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులకు అభినందనలు తెలియజేసిన మంత్రి కి వారు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే వ్యాపారం మరింత అభివృద్ధి... ఎన్ శ్రీనివాసరావు





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

వినియోగదారుల మన్ననలు చురగున్నప్పుడే వ్యాపారాలు మరింత అభివృద్ధి సాధిస్తాయని బి. ఆర్. ఎస్. పార్టీ సీనియర్ నాయకులు ఎన్. శ్రీనివాసరావు (చిన్న తులసి) పేర్కొన్నారు. కూకట్పల్లికి చెందిన నిరుద్యోగ యువకుడు వెంకటేష్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న చాయ్ బస్టర్ బేకరీ ని ముఖ్యఅతిథిగా శ్రీనివాసరావు పాల్గొని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులపై ఆధారపడకుండా నిరుద్యోగ యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని సూచించారు.

# కుబేరుల వెన్నులో వణుకు పుట్టించిన రిపోర్టర్ జూలీ ఎవరంటే..

» 'కోవా బన్ వలీ'ల మీద కాదు..
» కుంభకోణాల మీద చేయాలి యుద్ధం...
» తెలుగు పాఠకుల కోసం ఎప్‌స్టీన్ మెయిల్స్ లీకేజీ రిపోర్టర్ జీవిత సంగ్రహం



**ఆకుల అమరయ్య సీనియర్ జర్నలిస్ట్, ప్రత్యేక ప్రతినిధి**

వియత్నాం యుద్ధ రహస్య డాక్యుమెంట్లను 1971లో డానియల్ ఎల్స్‌బర్గ్ అనే డిఫెన్స్ అనలిస్ట్ లీక్ చేశాడు. అవే పెంటగాన్ పేపర్స్ లీకేజీ. వీటితో ఆనాటి అమెరికా అధ్యక్షుడు నిక్సన్ పదవి ఊడింది. ఇప్పుడు సెక్స్ మానియా ఎప్‌స్టీన్ పేపర్స్ లీకేజీతో ప్రపంచవ్యాప్తంగా ప్రిన్స్ ఆండ్రూ, బిల్ గేట్స్, డొనాల్డ్ ట్రంప్, ఎలన్ మస్క్, పీటర్ మాండెల్సన్, స్టీవ్ టిష్ వంటివారితో సహా 200 మంది వరకు చిగురుటాకుల్లా వణుకుతున్నారు. ఈ రెండు లీకేజీలు జర్నలిజం చలువే. పవర్‌ఫుల్ వ్యక్తుల రహస్యాలు కవర్ చేయడమనేది మీడియా ధైర్యం మీద ఆధారపడి ఉంటుంది. జర్నలిజం పునాది సత్యాన్వేషణ. నిక్సన్ కుర్చీ పోవడానికి వాషింగ్టన్ పోస్ట్ జర్నలిస్టులు వుడ్‌వర్డ్-బెర్న్‌స్టీన్ లాంటి వాళ్లు నడుంకడితే పెద్దమనుషుల ముసుగులో నీచ నికృష్ట పనులు చేసే వారి అసలు స్వరూపాన్ని ఎప్‌స్టీన్ మెయిల్స్ లీకేజీ పేరిట జూలీ కే. బ్రౌన్ ఒంటి చేత్తో బయటపెట్టారు. ఇప్పుడామె పేరు ప్రపంచ వ్యాప్తంగా మార్మోగిపోతోంది.

ఇంతకీ ఎవరీ జూలీ కే.బ్రౌన్.

ఆమె ఒక ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టు. ఓ సాదాసీదా రిపోర్టరు. అమెరికా పెన్సిల్వేనియా రాష్ట్రం ఫిలడెల్ఫియా నగరంలో పుట్టి పెరిగింది. 1969 చివర్లో లేదా 1970ల ప్రారంభంలో పుట్టారని అంచనా. శ్వేతజాతీయురాలు. మధ్యతరగతి కుటుంబం. తల్లి ఒంటరిగా ముగ్గురు పిల్లలను పెంచింది. తల్లి రెండు ఉద్యోగాలు చేసేది. ఒకటి వెయిట్రెస్ పని. దీంతో ఇంట్లో తల్లి తక్కువ సమయం ఉండేది. జూలీ చిన్నతనంలోనే స్వతంత్రంగా ఉండాల్సి వచ్చింది. తోటి పిల్లలు ఆమెను తక్కువగా చూసేవారు. ఒంటరితనం అనుభవించింది. 16 ఏళ్ల వయసులో ఇంటి నుంచి బయటకు వచ్చేసింది. స్నేహితులతో కలిసి ఉండేది. పొట్టగడవడానికి చిన్న చిన్న పనులు చేసేది. లాంప్‌షేడ్ ఫ్యాక్టరీలో పని చేసింది. అప్పుడు చూసిన కొన్ని ఘటనలు ఆమెను తీవ్రంగా కలచివేశాయి. అన్యాయాన్ని చూసినపుడు కోపం కట్టలు తెగేది. మార్పు తీసుకురావాలనే కోరిక బలంగా ఉండేది.

ఆమె చదువు ఫిలడెల్ఫియాలోని టెంపుల్ యూనివర్సిటీలో జర్నలిజం విభాగంలో సాగింది. 1987లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసింది. మాగ్నా కమ్ లాడే గ్రేడ్‌తో గ్రాడ్యుయేట్ అయింది. అంటే టాప్ స్థాయి మార్కులు వచ్చాయి. కాలేజీలోనూ వెయిట్రెస్ పని చేసి ఖర్చులు భరించింది. స్కాలర్‌షిప్ సహాయంతో ట్యూషన్ ఫీజు చెల్లించింది. స్కూల్ రోజుల్లోనే స్కూల్ న్యూస్‌పేపర్ ఎడిట్ చేసింది. ప్రైజ్‌లు గెలిచిన కథలు రాసింది. ఇది ఆమెలో రచనా ఆసక్తి పెంచింది.

ఆమె కుటుంబం గురించి వివరాలు తక్కువే. తండ్రి గురించి ఎక్కడా ప్రస్తావన లేదు. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఒక కుమారుడు, ఒక కుమార్తె. ఆమె వివాహం విడాకులతో ముగిసింది. ప్రస్తుతం ఆమె ఒంటరి. ఆమె చిన్నం అనుభవాలు బాధితుల పట్ల సానుభూతి పెంచాయి. "నేను కూడా అలాంటి పరిస్థితి ఎదుర్కొనవచ్చు" అని ఆమె తరచూ మదనపడేది.

జర్నలిజం రంగంలోకి ఆమె రావడానికి ఈ అనుభవాలే కారణం. మార్పు తీసుకురావడం ఎలా అనే దానిపై యోచిస్తూ ఉండేది. "ప్రపంచాన్ని మార్చాలని" కోరుకుంది. వినేవాళ్లకు వెటకారంగా అనిపించినా అది నిజమని అనేక సందర్భాలలో చెప్పారు.

టెంపుల్ యూనివర్శిటీలో జర్నలిజం తర్వాత ఫిలడెల్ఫియా డైలీ న్యూస్‌కు తొలుత పని చేశారు. ఆ తర్వాత వివిధ పత్రికలకు మారారు. 30 ఏళ్లకు పైగా అనుభవం. క్రైమ్, న్యాయవ్యవస్థ, మానవ హక్కులు వంటి అంశాలపై దృష్టి పెట్టింది. మయామి హెరాల్డ్‌లో ఇన్విస్టిగేటివ్ రిపోర్టర్‌గా చేరింది. ఇప్పటికీ అక్కడే పనిచేస్తోంది.

ఆమె భావాలు ఫెమినిస్ట్ దిశగా మొగ్గు చూపుతాయి. ఆమె పని ముఖ్యంగా ఆడవారి హక్కులు, శక్తివంతుల దుర్వినియోగం మీద దృష్టి పెడుతుంది. ఎప్‌స్టీన్ కేసులో యువతులు, మైనర్ బాలికలు పడిన బాధలు ఆమెను తీవ్రంగా తాకాయి. సమాజంలో లింగ వివక్ష, అధికార దుర్వినియోగం మీద ఆమె రిపోర్టింగ్ చేసింది. సోషలిస్ట్ భావాలు కూడా ఉన్నాయి. వర్గ అసమానతలు, ధనవంతులు పేదలను దోపిడీ చేయడం మీద ఆమె దృష్టి పెట్టింది. కానీ ఆమె ఎక్కడా ఏ భావజాలానికి బద్ధురాలని ప్రకటించలేదు. ఆమెను ప్రోగ్రెసివ్ ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టుగా చెప్పవచ్చు. సామాజిక న్యాయం, బాధితుల హక్కుల మీద ఆమెకు మక్కువ ఎక్కువ.

ఆమె జీవనం మధ్యతరగతి స్థాయిలో ఉంది. మయామి హెరాల్డ్‌లో ఆమె జీతం సుమారు 55 వేల నుంచి 70 వేల డాలర్లు. ఎప్‌స్టీన్ కేసు తర్వాత ఆమె బుక్ "పర్వర్షన్ ఆఫ్ జస్టిస్" రాసింది. ఇది బెస్ట్ సెల్లర్ అయింది. పబ్లిషర్ నుంచి సుమారు 1 మిలియన్ డాలర్లు అడ్వాన్స్ వచ్చింది. కానీ ఆమె ప్రైవేట్ డిటెక్టివ్ తో భాగస్వామ్యం వల్ల ఆమెకు సుమారు 6.5 లక్షల నుంచి 8.5 లక్షల డాలర్లు వచ్చాయి. పుస్తకం అమ్మకాలు, రాయల్టీలు నుంచి అదనపు ఆదాయం వచ్చింది. అవార్డులు, ప్రసంగాలు నుంచి కొంచెం డబ్బు వస్తుంది. కానీ ఆమె రిచ్ కాదు. ఇప్పటికీ ఆమె పని చేస్తోంది. ఆమె ఆదాయం మధ్యతరగతి స్థాయిలోనే ఉంది. ఆమె నికర సంపద సుమారు 1 నుంచి 2 మిలియన్ డాలర్లు అని అంచనా.

ఎప్‌స్టీన్ మెయిల్స్ లీక్ తర్వాత కూడా ఆమె తెరచాటు మనిషిగానే మిగిలారు. ఎక్కడా ప్రసంగాలు చేసినట్టు ఆధారాలు లేవు. కానీ ఆమె ఇంటర్వ్యూలు ఇచ్చింది. ఎన్‌పీఆర్, సీఎన్ఎన్, ఎమ్ఎస్ఎన్‌బీసీ వంటి మాధ్యమాల్లో మాట్లాడింది. పాడ్‌కాస్టుల్లో పాల్గొంది. నైట్ మీడియా ఫోరమ్ 2026లో మార్టీ బారన్‌తో చర్చలో పాల్గొంది. ఆమె పని ఇప్పటికీ అన్వేషణ మీదే దృష్టి పెట్టింది.

యువ జర్నలిస్టులకు ఆమె ఇచ్చే సలహాల్లో ముఖ్యమైంది పట్టుదల. ఇది చాలా ముఖ్యం అని చెబుతుంది. ఎప్‌స్టీన్ కేసును చేధించడానికి ఆమెకు కొన్నేళ్లు పట్టింది. అయినా ఆమె పని చేసే పత్రిక యాజమాన్యం అంగీకరించింది. మనకు ఏదైనా వార్త తెలిసినప్పుడు కంగారు పడవద్దు అని చెబుతారు. పెద్ద కుంభకోణం గురించి భయపడవద్దు అంటుంది. చిన్న స్టోరీల నుంచి అనుభవం సంపాదించండి అంటుంది. డెడ్ ఎండ్స్ వచ్చినా వదలవద్దు అంటుంది. బాధితుల పట్ల సానుభూతి ముఖ్యం అంటుంది. స్థానిక జర్నలిజం శక్తిని గుర్తించండి అంటుంది.

జూలీ కె. బ్రౌన్ అత్యంత ప్రసిద్ధి పొందిన కేసు జెఫ్రీ ఎప్‌స్టీన్ సెక్స్ ట్రాఫికింగ్ కేసు. 2017-2018లో మయామి హెరాల్డ్‌లో "పర్వర్షన్ ఆఫ్ జస్టిస్" సిరీస్ రాసింది. ఎప్‌స్టీన్ కి 2008లో పడిన స్వల్ప శిక్షను ఈ వార్త బయటపెట్టింది. ఆమె రిపోర్టింగ్ వల్ల కేసు మళ్లీ ఓపెన్ అయింది. ఎప్‌స్టీన్ మీద కొత్త ఆరోపణలు వచ్చాయి. 2019లో అతను అరెస్ట్ అయ్యాడు. ఫ్లోరిడా దక్షిణ జిల్లా యుఎస్ అటార్నీ, డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో అమెరికా లేబర్ సెక్రటరీ (ఖ.నా. నావఎతీమ్ఖతీఎ శీట ఖ్రుఎశీతీ) అలెగ్జాండర్ అకోస్టా రాజీనామా చేశాడు. ఆమె 80 మంది బాధితులను గుర్తించింది. వారి కథలు బయటపెట్టింది. ఇది జార్జ్ పోల్క్ అవార్డ్, సిడ్నీ అవార్డ్ వంటివి తెచ్చింది. ఇదే కేసు మీద ఆమె పుస్తకమూ రాసింది.

ఆమె ఇతర సంచలన కేసులు కూడా చేసింది. ఫ్లోరిడా జైలు వ్యవస్థలో అవినీతి, దుర్వినియోగాలు మీద నాలుగేళ్లు వరుసగా కథనాలు రాసింది. జైల్లో ఖైదీల మరణాలు, జైలు అధికారుల అవినీతి మీద రిపోర్ట్ చేసింది. లోవెల్ కరెక్షనల్ ఇన్స్టిట్యూషన్‌లో (నాశీషవశ్రీశ్రీ జశీతీతీవషఏశీఋశ్రీ ×అర్‌ఙబఅశీఅ అనేది ఫ్లోరిడా రాష్ట్రంలోని మహిళల జైలు)లో పౌర హక్కులు ఎలా దుర్వినియోగం అయ్యాయో సోదాహరణంగా వివరిస్తూ 2018 నుంచి వార్తలు రాస్తోంది. ఆమె రాసిన కథనాల ఆధారంగా కేంద్ర దర్యాప్తు సంస్థ ఫెడరల్ దర్యాప్తు ప్రారంభించింది. మెడికల్ మాల్‌ప్రాక్టీస్, హెల్త్‌కేర్ మోసాలు మీద కూడా రిపోర్ట్ చేసింది. 2022లో సర్ఫ్‌సైడ్ కాండో కలాప్స్ కవరేజ్‌లో భాగమైంది. పులిట్జర్ ప్రైజ్ గెలిచిన టీమ్‌లో ఆమె ఉంది. సమాజంలో అన్యాయాలు బయటపెట్టడం మీద దృష్టి పెట్టింది.

"జూలీ కె. బ్రౌన్ ఒక సాధారణ మహిళ, కానీ ఆమె సాధించిన విజయం అసాధారణం. పవర్ ఫుల్ వ్యక్తుల వెన్నులో వణుకు పుట్టించడం జర్నలిజం అసలు ఉద్దేశం. అంతేగానీ, ఇటీవల సమ్మక్క సారక్క జాతరలో 'కోవా బన్' అమ్ముకునే వలీ లాంటి సామాన్య వ్యాపారుల మీద పడి, వారి ఉపాధిని దెబ్బతీస్తూ సంచలనం కోసం పాకులాడటం కాదు. తెలుగు జర్నలిస్టులు, ముఖ్యంగా సోషల్ మీడియా 'రిపోర్టర్లు' జూలీ నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. అన్యాయం ఎక్కడ జరిగినా ప్రశ్నించే ధైర్యం, బాధితుల పట్ల సానుభూతి ఉండటమే నిజమైన జర్నలిజం.""

## అమరుల స్థూపానికి పులాభిషేకం..
## సీఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం



**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 21:**
తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి ఆధ్వర్యంలో శనివారం అసెంబ్లీ ఎదురుగా గన్ పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి పులాభిషేకం, సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ కి తెలంగాణ ఉద్యమకారులు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టో లో పెట్టిన విధంగా మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు ప్రెస్ లో మాట్లాడుతూ గతంలో చెప్పిన విధంగానే తెలంగాణ ఉద్యమ కారులకు 250 గజముల ఇంటి స్థలం ఇస్తామని ప్రకటించారు. ఈనెలాఖరులో సబ్ కమిటీ ఏర్పాటు చేసి, ఉద్యమకారులకు ఏమేమి కావాలో అన్ని చేస్తామని చెప్పినారు. అందుకు ఉద్యమకారులు అందరూ సంతోషిస్తూ.. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం కట్టుబడి ఉండాలని సుల్తాన్ యాదగిరి మాట్లాడారు. అందుకు గౌరవ సీఎం రేవంత్ రెడ్డి కి ఉద్యమ కారుల తరపున కృతజ్ఞతలు తెలియ చేశారు. కార్యక్రమంలో ఉద్యమ జేఏసీ నాయకులు మోత్కూరు మల్లేష్, అనుముల రవీందర్, రాజు, జానకిరెడ్డి , గిరిబాబు, రాజయ్య, జి. యాదగిరి, కె శ్యామల, డి. వెంకట లక్ష్మీ, భాగ్య, పి.కమల, వి.అరుణ, దేవుడు, ఏ.సమ్మయ్యా, రమేష్, డి.కోటేశ్వరరావు , నారాయణ,సామ్యూల్, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా 32 ఫేక్ యూనివర్సిటీలు.. ఏపీలో రెండు!




**భారతీయ వెలుగు న్యూఢిల్లీ**
దేశవ్యాప్తంగా 32 యూనివర్సిటీలను నకిలీవిగా గుర్తిస్తూ యూజీసీ ప్రకటన చేసింది. ఈ సంస్థలు జారీచేసే డిగ్రీలకు గుర్తింపు ఉండదని, ఉద్యోగాలకు, ఉన్నత చదువులకు ఇవి చెల్లవని స్పష్టం చేసింది. ఫేక్ జాబితాలో ఢిల్లీలో 12, యూపీలో 4 ఉండగా.. ఏపీలో గుంటూరుకు చెందిన క్రైస్ట్ న్యూ టెస్టమెంట్, విశాఖలోని బైబిల్ ఓపెన్ వర్సిటీలు ఉన్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, కేరళలోనూ నకిలీ వర్సిటీలున్నాయి. విద్యార్థులు చేరేముందే సంస్థ గుర్తింపును పక్కాగా చూసుకోవాలని యూజీసీ తీవ్రంగా హెచ్చరించింది.

## కాసుల అనన్యకు ఎస్ఎస్ సీ లో ఓవరాల్ టాపర్ అవార్డు







**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 21:**
లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ అబిడ్స్ చదివిన కాసుల అనన్య ఎస్ఎస్ సీ పరీక్షల్లో 2024 -25 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఓవరాల్ టాపర్ నిలిచింది. కాచిగూడ ప్రాంతానికి చెందిన కాసుల అనన్యను ఓవరాల్ టాపర్ అవార్డుతో స్కూల్ యాజమాన్యం సత్కరించింది. శనివారం స్కూల్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో మేజర్ శ్రీనివాస్ రావు, రెవరెండ్ బ్రదర్ ఆంథోనీ, బ్రదర్ జాకబ్, మిస్ సాహితి, భూషణ్, కె. భరద్వాజ, సమీర్ భార్గవ, డాక్టర్ యాసర్, అపోలి డిసౌజా లు కాసుల అనన్యకు అవార్డును అందజేసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో అనన్య తల్లిదండ్రులు కాసులు రమణ, కాసుల స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## హైదర్ నగర్ చెరువులో గుర్రపు డెక్క తొలగింపు పేరుతో డ్రామా....

» ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని ఎమ్మెల్యే తీరుని తప్పు పట్టిన సింధం శ్రీకాంత్ యాదవ్....





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హైదర్ నగర్ చెరువులో పెరిగిపోతున్న గుర్రపు డెక్క కారణంగా దోమలు విపరీతంగా విజృంభించి స్థానిక ప్రజలు తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల భయం స్థానికంగా నెలకొందని ఈ సమస్యపై అధికారులకు వినతి పత్రం సమర్పించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరడమే కాకుండా

ప్రజాప్రతినిధి అయిన స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నిర్లక్ష్య వైఖరిని ప్రజల పక్షాన బహిరంగంగా ప్రశ్నించామని బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది శ్రీకాంత్ యాదవ్ తెలియజేశారు. అయితే ఈ అంశం సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ కావడంతో, ప్రజా వ్యతిరేకత పెరుగుతుందని గ్రహించిన ఎమ్మెల్యే హుటాహుటిన చెరువు వద్దకు వచ్చి గుర్రపు డెక్క తొలగింపు కోసం యంత్రాలను తీసుకురావడం జరిగింది అన్నారు.

అయితే ఆశ్చర్యకరంగా ఆ యంత్రాలు కేవలం ఒక్కరోజు మాత్రమే పని చేసి తర్వాత మళ్లీ అక్కడి నుండి వెళ్లిపోయాయని, కనీసం ఐదు శాతం గుర్రపు డెక్క తొలగింపు జరగలేదని సమస్య యథాతథంగానే కొనసాగుతోంది అన్నారు.

ఇది ప్రజల దృష్టిని మళ్లించడానికి, సోషల్ మీడియా ఒత్తిడిని తగ్గించడానికి చేసిన తాత్కాలిక చర్య మాత్రమేనని స్పష్టంగా తెలుస్తోందనీ ఇకనైనా ఇలాంటి డ్రామాలు ఆపాలని ప్రజల ఆరోగ్యం భద్రత వంటి కీలక అంశాలపై ఇలా నాటకాలు ఆడడం బాధాకరం అని తీవ్రంగా ఖండించారు.

హైదర్ నగర్ డివిజన్ ప్రజల ఆరోగ్య దృశ్య వెంటనే చెరువులోని గుర్రపు డెక్క పూర్తిగా తొలగించాలని,
దోమల నివారణకు నిరంతర ఫాగింగ్, శానిటేషన్ చర్యలు చేపట్టాలి అన్నారు.

అలాగే చెరువు శాశ్వత శుద్ధి సంరక్షణకు కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు ప్రజల పక్షాన బి.ఆర్.ఎస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని సింధం శ్రీకాంత్ తెలియజేశారు.

## ట్రంప్ అధిక సుంకాలకు చెక్ పెట్టిన భారత సంతతి న్యాయవాది...

» ఎవరీ నీల్ కత్యాల్?
» సుప్రీంకోర్టు తీర్పు రావడంలో కీలక పాత్ర పోషించిన నీల్ కత్యాల్
» 2010లో ఒబామా హయాంలో యూఎస్
» సొలిసిటర్ జనరల్‌గా వ్యవహరించిన కత్యాల్
» 2017 నుంచి ట్రంప్ పలు నిర్ణయాలకు? వ్యతిరేకంగా కోర్టులలో వాదనలు



**భారతీయ వెలుగు ప్రతినిధి న్యూఢిల్లీ**
ప్రపంచంలోని ఎన్నో దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీ సుంకాలు విధించిన విషయం తెలిసిందే. అయితే సుప్రీంకోర్టులో ఆయనకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా కాంగ్రెస్ అనుమతి లేకుండా విధించిన ఆ సుంకాలను రద్దు చేస్తూ తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం 6-3తో తీర్పును వెలువరించింది. ప్రతీకార సుంకాలను సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఈ తీర్పు రావడంలో భారత సంతతి న్యాయవాది నీల్ కత్యాల్ పాత్ర ఎంతో ఉంది.

ట్రంప్ అధిక సుంకాలను వ్యతిరేకిస్తూ చిన్న చిన్న వ్యాపారులు, డెమోక్రటిక్ పాలిత రాష్ట్రాల కూటమి తరపున నీల్ కత్యాల్ సుప్రీంకోర్టులో బలమైన వాదనలను వినిపించారు. తమ ఆదేశాలు పాటించని దేశాలపై అధిక టారిఫ్‌లు విధించడానికి ట్రంప్ 1977 నాటి అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టాన్ని ఉపయోగించుకుంటున్నారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని నీల్ కత్యాల్ సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు.

నీల్ కత్యాల్ షికాగోలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు భారత్ నుంచి అమెరికాకు వలస వెళ్లారు. తల్లి ప్రతిభ వైద్యురాలు కాగా, తండ్రి సురేందర్ ఇంజినీర్‌గా పని చేశారు. డార్క్ మౌత్ కాలేజీ, యేల్ లా స్కూల్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అమెరికా సుప్రీంకోర్టు న్యాయమూర్తి స్టీఫెన్ బ్రేయర్‌కు క్లర్క్‌గా పని చేశారు. 2010లో నాటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా హయాంలో యూఎస్ సొలిసిటర్ జనరల్‌గా వ్యవహరించారు.

సుప్రీంకోర్టులో 50కి పైగా కేసులను వాదించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా 2017 నుంచి ఆయన పలుమార్లు కోర్టులలో వాదనలు వినిపించారు. 2017లో కొన్ని దేశాలపై ట్రంప్ విధించిన ప్రయాణ ఆంక్షలకు వ్యతిరేకంగా కోర్టులో వాదనలు వినిపించారు. అమెరికాలో సంచలనం సృష్టించిన ఆఫ్రికన్ అమెరికన్ జార్జ్ ఫ్లాయిడ్ హత్య కేసులో మిన్నెసోటా ప్రభుత్వం తరపున ప్రత్యేక ప్రాసిక్యూటర్‌గా వాదనలు వినిపించారు.

ప్రస్తుతం కత్యాల్ మిల్ బ్యాంక్ ఎల్ఎల్‌పీలో భాగస్వామిగా ఉన్నారు. జార్జ్ టౌన్ యూనివర్సిటీ లా సెంటర్‌లో పాల్ సాండర్స్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. నీల్ కత్యాల్ రాజ్యాంగ మరియు సంక్లిష్టమైన అప్పిలేట్ వ్యాజ్యాలలో ప్రత్యేకత కలిగి ఉన్నారు. పర్యావరణ, జాతీయ భద్రతా వివాదాలలో వాదనలు వినిపించి గెలిచారు. అమెరికా న్యాయ విభాగం నుంచి అత్యున్నత పురస్కారం 'ఎడ్మండ్ రాండోల్ఫ్' అవార్డును అందుకున్నారు.

## బుట్టారేణుక ఆస్తుల వేలం !



**భారతీయ వెలుగు విజయవాడ**
వైసీపీ నేత, మాజీ ఎంపీ బుట్టా రేణుక , ఆమె భర్త నీలకంఠంకు చెందిన భారీ ఆస్తులను వేలం వేయడానికి ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ప్రకటనలు ఇచ్చింది. వీరు తమ వ్యాపార అవసరాల కోసం గతంలో తీసుకున్న భారీ రుణాలను చెల్లించడం మానేశారు. ప్రస్తుతం వీరు ఎల్ఐసీకి దాదాపుగా 782 కోట్ల రూపాయల మేర బాకీ పడ్డారు. ఈ క్రమంలోనే బకాయిల రికవరీ కోసం వారి ఆస్తులు క్రమంగా వేలం వేస్తున్నారు. తాజాగా బెంగళూరు ఎల్ఐసీ హెచ్ ఎఫ్ఎల్ కూకట్ పల్లిలోని మెరీడియన్ స్కూల్ ను వేలం వేస్తున్నట్లుగా ప్రకటన ఇచ్చింది.ఇవే కాకుండా తనఖా పెట్టిన ఆస్తుల జాబితాలో హైదరాబాద్‌లోని అత్యంత విలువైన ప్రాంతాల్లో ఉన్న స్థిరాస్తులు ఉన్నాయి. ముఖ్యంగా బంజారాహిల్స్ రోడ్ నంబర్ 7 లోని 5,426 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న మెరీడియన్ స్కూల్ భవనం, అక్కడి ఫర్నిచర్ ,కంప్యూటర్లను కూడా వేలం వేయనున్నారు. దీనితో పాటు మాదాపూర్ సమీపంలోని ఖానామెట్‌లో ఉన్న 7,205 చదరపు గజాల ఖాళీ స్థలం , బుట్టా కన్వెన్షన్ సెంటర్ వంటి ఆస్తులు కూడా వేలం జాబితాలో ఉన్నాయి. ఈ ఆస్తులన్నింటికీ కలిపి తాము ఇచ్చిన అసలు, వడ్డీ రాబట్టుకోవాలని ఎల్ఐసీ ప్రయత్నిస్తోంది.బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్, మెరీడియన్ ఎడ్యుటెక్ సంస్థల పేరుతో తీసుకున్న ఈ రుణాల వ్యవహారం ఇప్పటికే న్యాయపరమైన మలుపులు తిరిగింది. గతంలో కోవిడ్ కారణంగా వ్యాపారాలు దెబ్బతిన్నాయని, రుణాన్ని రీషెడ్యూల్ చేయాలని వారు కోరినప్పటికీ, నిబంధనల ప్రకారం చెల్లింపులు జరగకపోవడంతో బ్యాంకు ఈ కఠిన నిర్ణయం తీసుకుంది.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం ఫిబ్రవరి 22, 2026

# దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్

- 140 ఏళ్ల క్రితం ప్రారంభమైన పార్టీ - 140 కోట్ల మందికి స్ఫూర్తి నింపుతోంది
- కొత్తగా పుట్టుకొచ్చిన పార్టీలు కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటున్నాయి
- రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోంది
- కాంగ్రెస్ పార్టీలో వారసత్వ హోదా ఎవ్వరికి రాలేదు
- వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ఏపీ, తెలంగాణ డిసిసి అధ్యక్షుల శిక్షణా శిబిరం ప్రారంభం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి










**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:21,**
దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్‌ను స్వాతంత్ర్యం తర్వాత పుట్టుకొచ్చిన పార్టీలు ఇప్పుడు కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటున్నాయని, రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర మోదీ ప్రభుత్వం చేస్తోందని, కాంగ్రెస్ పార్టీ లో ఒక్కరుకూడా వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చి హోదా పొందలేదని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు.శనివారం "సంఘటన సృజన్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుల కోసం నిర్వహిస్తున్న పది రోజుల ప్రత్యేక శిక్షణా శిబిరాన్ని అయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీ చందర్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, వికారాబాద్ డిసిసి అధ్యక్షుడు ధారాసింగ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కేడర్ శిక్షణ అత్యంత అవసరమని అన్నారు. జిల్లా అధ్యక్షులు పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లే వారధులని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థంగా ప్రజలకు చేరవేయడం లో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.140 ఏళ్ల క్రితం ప్రారంభమైన పార్టీ, 140 కోట్ల మందికి స్ఫూర్తి నింపుతోందని, దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ దేశం ఆత్మ అన్నారు. రాహుల్ గాంధీకి సొంత ఇల్లు లేదని తెలిపాడు.ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ లు దేశం కోసం ప్రాణాలు అర్పించారు. స్వాతంత్ర్యం తర్వాత పుట్టు కొచ్చిన పార్టీలు ఇప్పుడు కాంగ్రెస్ ముక్త్ భారత్ అంటూ గారడీ చేస్తున్నాయని విమర్శించారు. రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్రను మోదీ ప్రభుత్వం చేస్తుందని, దీన్ని ప్రజలు గమనించాలని కోరారు. మార్చు 1వ తేదీన శిక్షణ తరగతులు ముగింపు, తెలంగాణ లో 42 లక్షల పార్టీ సభ్యత్వం చేయాలనీ, కష్ట పడ్డ కార్యకర్తలకు 67 మందికి కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చామని వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల్లో 67శాతం టికెట్లు బిసి అభ్యర్థులకు కేటాయించి నట్లు తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా రాహుల్ గాంధి రానున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ "సంఘటన సృజన్" కార్యక్రమం కాంగ్రెస్ పార్టీకి నూతన దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. సమన్వయం, క్రమశిక్షణ, కార్యాచరణతో ముందుకు సాగితేనే పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. ఏపీ పిసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడుతూ, రెండు రాష్ట్రాల కాంగ్రెస్ నేతలు పరస్పర అనుభవాలను పంచుకుంటూ భలమైన సంస్థాగత నిర్మాణం దిశగా కృషి చేయాలని సూచించారు. సంఘటన సృజన్ ప్రోగ్రామ్ చైర్మన్ ఆధ్వర్యంలో, ఆర్గనైజింగ్ సెక్రటరీ వంశీ చందర్ రెడ్డి, చైర్మన్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఈ శిక్షణా శిబిరం నిర్వహించ బడుతోందని, 10రోజుల పాటు జరిగేఈ శిబిరంలో నాయకత్వ నైపుణ్యాలు, ప్రజా సమస్యల పరిష్కార విధానాలు, ఎన్నికల వ్యూహాలు, మీడియా నిర్వహణ తదితర అంశాలపై సమగ్ర శిక్షణ అందించనున్నారని తెలిపారు. ఈ శిబిరం ద్వారా ఏపీ, తెలంగాణ కాంగ్రెస్ సంస్థాగతంగా పటిష్టమవుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, సమాజం పట్ల బాధ్యత నేర్పించాలి

- సర్వ్ నీది స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ గౌతమ్ కుమార్







**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 21 (భారతీయ వెలుగు):**
చిన్ననాటి నుంచే మంచి విలువలు, క్రమశిక్షణ, సమాజం పట్ల బాధ్యత నేర్పితే వారు భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని సర్వ్ నీది స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ గౌతమ్ కుమార్ అన్నారు. ఐరిస్ ఫ్లోరెట్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వారు శిల్పకళ వేదికలో నిర్వహించిన వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల సమగ్రాభివృద్ధికి చదువుతో పాటు క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. చిన్న పిల్లలు చేసిన ప్రదర్శనలు సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దిన సంస్థ యజమాన్యానికి, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం గౌతమ్ కుమార్, సి కె రెడ్డిలను శాలువా, మెమెంటో తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో
స్కూల్ యాజమాన్యం సభ్యులు తుర్లపాటి రాధిక శిరీష్, తుమ్మేటి జ్యోత్స్న శరత్ రెడ్డి తో పాటు ఇతర బ్రాంచ్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్టూనిస్ట్ శ్రీధర్ కు కేబినెట్ ర్యాంక్ పదవిని

» ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు
» ఏపీ ప్రభుత్వ సలహాదారుగా శ్రీధర్ నియామకం
» సమాచార ప్రచార విభాగం సలహాదారుడిగా శ్రీధర్
» ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం



**భారతీయ వెలుగు అమరావతి**
తెలుగు పాఠకులకు కార్టూన్ల ద్వారా బాగా పరిచితులైన మాజీ కార్టూనిస్ట్ పోచంపల్లి శ్రీధర్ రావుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేబినెట్ ర్యాంక్ పదవిని కట్టబెట్టింది. ప్రభుత్వ సలహాదారుగా (సమాచార ప్రచార విభాగం) ఆయనను ఏపీ ప్రభుత్వం నియమించింది. ఈ నియామకానికి సంబంధించి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామల రావు ఉత్తర్వులు జారీ చేశారు.రెండేళ్ల పాటు ప్రభుత్వ సలహాదారుగా శ్రీధర్ రావు ఉంటారు. కేబినెట్ మంత్రి స్థాయిలో ఆయనకు జీతభత్యాలు, అలవెన్సులు వర్తిస్తాయి. 'ఈనాడు' దినపత్రికలో తన మార్క్ కార్టూన్లతో గుర్తింపు పొందిన శ్రీధర్ ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెడుతున్నారు. రాజకీయ, సామాజిక అంశాలపై తన కార్టూన్లతో ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్న ఆయనకు ఇప్పుడు ప్రభుత్వ సలహాదారుగా అవకాశం లభించడం విశేషం.

# మహిళల డ్రెస్సింగ్ వివాదం..

- మరోసారి స్పందించిన నటుడు శివాజీ



**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
మాట్లాడే సమయంలో రెండు పదాలు పొరపాటున దొర్లాయని వెల్లడి గతంలోనూ ఇదే విషయం చెప్పానన్న నటుడు శివాజీ ఆరోజు అలా ఎందుకు మాట్లాడానో తెలియడం లేదన్న శివాజీ మహిళల డ్రెస్సింగ్ విషయంలో కొద్ది నెలల క్రితం తాను చేసిన వ్యాఖ్యలపై నటుడు శివాజీ మరోసారి స్పందించారు. మహిళల వేషదారణ విషయంలో ఆ రోజు తాను మాట్లాడిన సమయంలో రెండు పదాలు పొరపాటున దొర్లాయని అన్నారు. అవి వాడకుండా ఉండాల్సిందని తెలిపారు. ఇదే మాటను తాను గతంలో చెప్పానని, ఇప్పుడు కూడా చెబుతున్నానని అన్నారు. నేను ఎప్పుడు కూడా అదుపు తప్పి మాట్లాడలేదని శివాజీ అన్నారు.అయితే ఆ రోజు అలా ఎందుకు మాట్లాడానో తనకు తెలియడం లేదని వ్యాఖ్యానించారు. అన్ని రోజులు మనవి కాదని మరోసారి అర్థమైందని అన్నారు. ఆ పదాలు ఎందుకు మాట్లాడానా అని నాకే కాస్త ఇబ్బందిగా అనిపించిందని పేర్కొన్నారు. ఆ సమయంలో తాను మానసిక సంఘర్షణకు గురయ్యానని, మూడు రోజులు నిద్ర కూడా పోలేదని గుర్తుచేసుకున్నారు. ఇప్పటి వరకు కొన్ని వందల ప్రెస్ మీట్లు, డిబేట్‌లలో మాట్లాడినా ఎప్పుడూ నోరు జారలేదని పేర్కొన్నారు. ఆరోజు మాత్రం అనుకోకుండా అలా జరిగిపోయిందని అన్నారు.
తాను యాంకర్ అనసూయను కూడా ఏమీ అనలేదని వెల్లడించారు. ఆమెతో తనకు పరిచయం కూడా అంతగా లేదని పేర్కొన్నారు. అనసూయను గతంలో ఎప్పుడో ఒకసారి ఇంటర్వ్యూ చేశానని, అంతకుమించి పెద్దగా పరిచయం లేదని తెలిపారు. ఆమె అంటే తనకు గౌరవం ఉందని తెలిపారు. మగవారు ఎవరు కూడా ఆడవారిని కావాలని ఉద్దేశపూర్వకంగా కించపరచాలని అనుకోరని వ్యాఖ్యానించారు.
తనకు తెలిసిన వాళ్లే మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారని తెలిసి షాకయ్యానని శివాజీ అన్నారు. తనపై ఎవరు ఫిర్యాదు చేశారో తెలుసని, వారి పేర్లు బయటకు చెప్పలేనని, అలా చెప్పడం కరెక్టు కాదని పేర్కొన్నారు. తనపై ఫిర్యాదు చేసినప్పటికీ వారంటే తనకు ఇప్పటికీ గౌరవం ఉందని శివాజీ అన్నారు.

## భారత్-జపాన్ దేశ ప్రజల స్నేహ బంధం అపూర్వం

- భారత సాంస్కృతిక పర్యటనకు విచ్చేసిన జపాన్ బృందానికి ఘన సత్కారం



**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 21:**
భారత్, జపాన్ దేశ ప్రజల మధ్య స్నేహ సంబంధాలు ఆరు దశాబ్దా లకు పైగా కొనసాగడం అపూర్వమైన విషయమని" వైఎంసిఏ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ప్రీస్ట్ లీ గైస్ అన్నారు. జపాన్ తూర్పు ప్రాంతం వైజ్ మెన్ క్లబ్ ల నిర్వ హణలో సాయితమా వైఎంసిఏ నుంచి 8 మంది యువ సభ్యుల బృందం నగర పర్యటనకు విచ్చేసిన సందర్భంగా నారాయణగూడ లోని గ్రేటర్ హైదరాబాద్ వైఎంసిఏ గ్రౌండ్ లో వారు క్రీడాకారులతో ఉత్సాహంగా పాల్గొన్నారు. జపాన్ బృందం కుసునోకి యోసెయి, మియురాయుతో, నినోమియా దాయితో, ఒకాతోవా, సానోరికో, తాచిబనదా మువా, నకగావా కెంతారో, తమేగాయి తెరుతద లీడర్ లను వైఎంసిఏ ప్రతినిధులు పూలమాల, శాలువాతో సత్కరించి అభినందించారు. ఇలాంటి సాంస్కృతిక పర్యటనలు వివిధ దేశాల ప్రజల మధ్య స్నేహ సంబంధాలను, మైత్రిని పెంపొందిస్తాయని వారు అన్నారు. జపాన్ లోని నగోయ నగరం గుడ్ విల్ రాయబారి డాక్టర్ జి.ఉపేందర్ రెడ్డి, జి. వసుంధర, వేమరాజు విజయ కుమార్ తదితరులు మాట్లాడుతూ.. పర్యటనలో బాగంగా జపాన్ ప్రతినిధులు బారతదేశ సంస్కృతిని, సంప్రదాయాలను, ప్రజల జీవన విధానాన్ని, విద్యా బోధనా పద్దతులను అధ్యయనం చేస్తారని తెలిపారు. అలాగే చరిత్రాత్మక కట్టడాలను సందర్శిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ వైఎంసిఏ ప్రధాన కార్యదర్శి ప్రీస్ట్ లీ గైయస్, డాక్టర్ బిజె వినయ స్వరూప్, హైదరాబాద్ క్లబ్ అధ్యక్షురాలు నిష్టల సుధామాల, బి.వి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎంపీటీసీ, జడ్పీటీసీ వ్యవస్థల రద్దు అసాధ్యమే !



**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
తెలంగాణలో స్థానిక సంస్థల పునర్వ్యవస్థీకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ వ్యవస్థలను రద్దు చేయాలనే ప్రాథమిక నిర్ణయానికి వచ్చినట్లుగా తెలంగాణ ప్రభుత్వ వర్గాలు లీకులు ఇస్తున్నాయి. ప్రస్తుతమున్న ఎంపీటీసీ , జడ్పీటీసీ వ్యవస్థల వల్ల అధికార యంత్రాంగం క్లిష్టంగా మారుతోందని, నిధుల వినియోగంలో జాప్యం జరుగుతోందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. ఈ మధ్యంతర వ్యవస్థలను తొలగించి, గ్రామ పంచాయతీ సర్పంచులకు , జిల్లా స్థాయి యంత్రాంగానికి మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని నెలకొల్పాలని ముఖ్యమంత్రి అనుకుంటున్నారు. .

**పరిషత్‌లకు చాలా స్వల్పంగానే నిధులు**

ప్రస్తుతం మండల పరిషత్ , జిల్లా పరిషత్ సభ్యులకు కేటాయించే నిధులు చాలా పరిమితంగా ఉంటున్నాయి. అనేక సందర్భాల్లో ఎంపీటీసీలకు కనీస అధికారాలు కూడా ఉండటం లేదనే అసంతృప్తి వారిలో ఉంది. ఈ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా పాలనాపరమైన ఖర్చులను తగ్గించడమే కాకుండా, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియను వేగవంతం చేయవచ్చని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. మండల వ్యవస్థను కేవలం పరిపాలనా విభాగంగానే ఉంచి, రాజకీయ ప్రాతినిధ్యాన్ని గ్రామ, జిల్లా స్థాయిలకే పరిమితం చేయడం ద్వారా ద్వంద్వ పాలన కు స్వస్తి పలకాలని ప్రభుత్వం భావిస్తోంది.

**ప్రాక్టికల్‌గా ఆలోచిస్తే సాధ్యం కాదు !**

ఎంపీటీసీ, జడ్పీటీసీ వ్యవస్థలను రద్దు చేయడం అంత సులభమైన విషయం కాదు. భారత రాజ్యాంగంలోని 73వ సవరణ ప్రకారం దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ గ్రామ, మండల, జిల్లా స్థాయిలు అమలులో ఉండాలి. దీనిని మార్చాలంటే రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేయడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం , పార్లమెంటు ఆమోదం కూడా అవసరమవుతుంది. కేవలం రాష్ట్ర స్థాయి నిర్ణయంతో రాజ్యాంగబద్ధమైన ఈ వ్యవస్థలను రద్దు చేయడం సాధ్యం కాదని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఒకవేళ ప్రభుత్వం మొగ్గు చూపితే, దీనిపై సుదీర్ఘమైన న్యాయ పోరాటం జరిగే అవకాశం ఉంది.

**కలసి వచ్చే పార్టీలు ఉండవు**

పరిషత్‌ల రద్దు ప్రతిపాదనపై రాజకీయంగా తీవ్ర వ్యతిరేకత వచ్చే అవకాశం కనిపిస్తోంది. స్థానిక సంస్థల్లో పట్టు సాధించాలనుకునే నాయకులు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించే అవకాశం ఉంది. ముఖ్యంగా విపక్షాలు దీనిని ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యగా అభివర్ణించే ప్రమాదం ఉంది. అందుకే రేవంత్ ఆలోచన చర్చకు కారణం అవుతుంది కానీ అమల్లోకి రాకపోవచ్చు

## చైనాలో మరో అద్భుతం.. షుగర్ వ్యాధికి గుడ్ బై!



**భారతీయ వెలుగు ప్రతినిధి న్యూఢిల్లీ**
చైనా శాస్త్రవేత్తలు అద్భుతమైన విజయాన్ని సాధించారు. ప్రపంచంలోనే మొదటిసారిగా స్టెమ్ సెల్ థెరపీ ఉపయోగించి ఒక వ్యక్తిలో షుగర్ వ్యాధిని పూర్తిగా నయం చేసారు. ఇన్సులిన్ ఇంజెక్షన్లు లేకుండా చక్కెర స్థాయిలను నియంత్రించడం ఈ చికిత్స ద్వారా సాధ్యమైంది. షుగర్ వ్యాధి అంటేనే జీవితాంతం మందులతోనే సరిపెట్టుకోవాలి అనుకునే వారికి, ఈ స్టెమ్ సెల్ థెరపీ ఒక కొత్త ఆశను పుట్టిస్తోంది.

భారతీయ వెలుగు
ఆదివారం ఫిబ్రవరి 22, 2026

# శనివారం సంత రోజు ప్రధాన రహదారి హనుమాన్ చౌరస్తా వద్ద ఇరు ప్రక్కన వాహనాల పార్కింగ్తో ఇబ్బందులను ఎదుర్కొంటున్న

» రహదారిపై వెళుతున్న వాహనదారులు పాదాచార్యులు

» రహదారికి ఇరుపక్కఇరుపక్కన ఉన్న దుకాణాలసముదాయ యజమానులు



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 21**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రతి శనివారం నాడు సంత జరగడంతో మండల పరిషర ప్రాంత ప్రజలు నిత్య అవసరాల సరుకుల కోసం శనివారం సంత సందర్భంగా కూరగాయల కోసంతమ వాహనాలపై వచ్చి వెల్దుర్తి ప్రధాన రహదారి అయినటువంటి హనుమాన్ చౌరస్తా వద్ద రహదారికి ఇరు ప్రక్కన వాహనాలు నింపడంతో పాదాచార్యులకు ఇబ్బందులు కలపడమే కాకుండా సంతలోకి వెళ్లాలంటే ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని వాహనాదారులు కూడా రహదారి గుండా ప్రయాణం చేయాలంటే వాహనాలు రహదారి వాహనాలు వెళ్లాలంటే ఎన్నో ఇబ్బందులకు గురి కావడమే కాకుండా తరచుగా ప్రమాదాలు సంభవించి నటువంటి సందర్భాలు ఎన్నో ఉన్నాయని వెల్దుర్తి మండల కేంద్రంలోని బస్సు షెల్టర్ ఉన్న లేనట్టుగానే ఉండడంతో అటు ఆటో యజమానులు ఆటో స్టాండ్ వద్ద రోడ్డుపైన నిలపడంతో కూడా అక్కడ కూడా తరచుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని సొంత రోజు జనాల రద్దీతో ఉండటంతో ప్రజలు వాహనదారులు ఎన్నో ఇబ్బందులకు అవుతున్నారని కనీసం సంతరోజైనా పోలీస్ శాఖ సిబ్బందిని నియమించి వాహనాలను ఆటో స్టాండ్ వద్ద ఆటోలను కుడి చెరువు సమీపంలోని నిలిపే విధంగాజరగకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు తెలియజేస్తున్నారు

# ఆటో వాళ్లకు హద్దు అదుపు లేకుండా పోతున్న ఆటో వాళ్ళ






**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 21...**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని బస్టాండ్ ఏరియా రోజురోజుకూ గందరగోళంగా కేంద్రంల మారుతోంది. ప్రజల రాకపోకలు అధికంగా ఉండే ఈ ప్రాంతంలో షాపుల ముందట ఆటోలు అనధికారికంగా నిలిపివేయడం వల్ల వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు అధికారులకు విజ్ఞప్తులు చేసినప్పటికీ, పరిస్థితిని పట్టించకపోవడంతో వ్యాపార వర్గాల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది.

» **షాపుల ముందు వరుసగా ఆటోలు -- కస్టమర్లకు అడ్డంకి**
బస్టాండ్ ప్రాంతంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న చిన్న, మధ్య తరహా దుకాణాల ముందు ఆటోలు వరుసగా నిలిపివేస్తున్నారని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. కస్టమర్లు షాపులకు చేరుకునేందుకు కూడా ఇబ్బంది పడుతున్నారని, కొందరు కొనుగోలు చేయకుండా వెనుదిరుగుతున్నారని వారు ఆరోపిస్తున్నారు దాంతో రోజువారీ ఆదాయం గణనీయంగా పడిపోయిందని ఇంటి కిరాయి కట్టలేక పోతున్నాము అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

» **అధికారులకు ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యం**
ఈ సమస్యపై ఇప్పటికే మున్సిపల్ కమిషనర్‌కు జమ్మికుంట సిఐ కి ఎస్సై లకు లిఖితపూర్వక ఫిర్యాదు చేసినట్లు వ్యాపారులు తెలిపారు. పట్టణ సిఐటి ప్రతినిధులు కూడా అధికారులకు విషయాన్ని తెలియజేసినా ఎటువంటి కఠిన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు.అధికారులకు చెప్పినా స్పందన లేదు. రోజూ ఆటో డ్రైవర్ తో లొల్లి ఇదే పరిస్థితి కొనసాగుతోంది" అని వ్యాపారాలు తలలు పట్టుకుంటున్నారు

» **ప్రశ్నిస్తే బెదిరింపులా?**
షాపుల ముందు ఆటోలు నిలిపివేయవద్దని అడిగితే కొందరు ఆటో డ్రైవర్లు తిరగబడుతూ అసభ్యంగా మాట్లాడుతున్నారని ప్రవర్తిస్తున్నారని, కొన్నిసార్లు బెదిరింపులకు దిగుతున్నారని వ్యాపారులు అంటున్నారు. ఈ కారణంగా చాలామంది భయంతో మౌనం వహిస్తున్నారని సమాచారం. "మా దుకాణం ముందు ఆటో పెట్టొద్దని అడిగితే గొడవకు వస్తున్నారు" అని మరో వ్యాపారస్తులు పేర్కొన్నారు.

» **ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం**
బస్టాండ్ ప్రాంతం ఇప్పటికే రద్దీగా ఉండగా, అనియంత్రితంగా ఆటోలు నిలిపివేయడం వల్ల ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమవుతోంది. స్కూల్ బస్సులు, అత్యవసర వాహనాలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. రహదారిపై అడ్డంకులు ఏర్పడి ప్రమాదాలకు దారి తీసే పరిస్థితి నెలకొంది.

» **వ్యాపారుల డిమాండ్లు**
వ్యాపార వర్గాలు మరియు స్థానికులు కొన్ని కీలక డిమాండ్లు చేస్తున్నారు:
బస్టాండ్ పరిసర ప్రాంతంలో ఆటోల కోసం ప్రత్యేక పార్కింగ్ స్టాండ్ ఏర్పాటు చేయాలి.
షాపుల ముందు అనధికార పార్కింగ్‌పై వెంటనే జరిమానాలు విధించాలి.
ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక దళాన్ని నియమించాలి.
సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ పెంచాలి.
వ్యాపారుల భద్రతకు స్పష్టమైన హామీ ఇవ్వాలి.

» **అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**
పట్టణ అభివృద్ధి, స్మార్ట్ ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాలపై సమావేశాలు జరుగుతున్నప్పటికీ, నేలమీద సమస్యలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయని వ్యాపారులు విమర్శిస్తున్నారు. చిన్న వ్యాపారుల జీవనోపాధి కాపాడేందుకు తక్షణ చర్యలు అవసరమని వారు స్పష్టం చేస్తున్నారు.

» **తక్షణ చర్యలు తీసుకోకపోతే...**
ఇలాగే పరిస్థితి కొనసాగితే వ్యాపారులు సమిష్టిగా ఆందోళన చేపట్టే అవకాశముందని సమాచారం. అవసరమైతే జిల్లా స్థాయి అధికారులను కలిసి సమస్యను వివరించాలని కూడా యోచిస్తున్నట్లు తెలిసింది.
ప్రజల రాకపోకలు అధికంగా ఉండే బస్టాండ్ ప్రాంతంలో క్రమశిక్షణ, నియంత్రణ అత్యవసరం. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని పట్టణ ప్రజలు, వ్యాపార వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.
జమ్మికుంట బస్టాండ్ సమస్యపై అధికారులు ఎప్పుడు స్పందిస్తారు? వ్యాపారుల కష్టాలకు ఎప్పుడు ముగింపు వస్తుంది అన్నది ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# ఘనంగా శ్రీ చైతన్య వార్షికోత్సవ వేడుకలు

» విద్యార్థులచే కళా ప్రదర్శనలు







**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 21**
మెదక్ జిల్లా తూప్రాన్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల ప్రాంగణంలోవార్షికోత్సవాన్నిఎంతో ఉత్సాహభరితంగా, వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల ప్రతిభనువిద్యాసంవత్సరంలో సంస్థ సాధించినవిజయాలను ప్రతిబింబించేలా ఘనంగా జరుపుకున్నారు
ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా డాక్టర్ ప్రవతి సత్యనారాయణ తూప్రాన్ మండల విద్యాధికారి, కొండ సమత రెడ్డి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఏజీఎం జి.వి.ఆర్. సి ఓరవి కుమార్ , తూప్రాన్ బ్రాంచ్-1 ప్రిన్సిపాల్ రామకృష్ణరావు , తూప్రాన్ బ్రాంచ్-2 ప్రిన్సిపాల్ మల్లికార్జున రెడ్డి , డీన్స్ అశోక్ రెడ్డి ప్రసాద్ హాజరయ్యారు. వారి సాన్నిధ్యం కార్యక్రమానికి మరింత గౌరవం చేకూర్చిందని
కార్యక్రమం సంప్రదాయ దీపప్రజ్వలనతో ప్రారంభమై, ప్రార్థనా గీతంతో కొనసాగిందని అనంతరం వార్షిక నివేదికను సమర్పించి, విద్యార్థుల విద్యా ప్రతిభ, క్రీడా విజయాలు ఇతర సహ పాఠ్య కార్యక్రమాల్లో సాధించిన విజయాలను ప్రస్తావించారు.
ఈ సందర్భంగా డా. పర్వతి సత్యనారాయణ తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. పిల్లలపై అనవసర ఒత్తిడి చేయవద్దని సూచించారు. విద్యార్థులు కష్టపడి శ్రమించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. నిజాయితీగా శ్రమించే వారికే ఉన్నత స్థానాలు లభిస్తాయని, విజయము కృషి చేసినవారినే వరముగా ఆశీర్వదిస్తుందని పేర్కొన్నారు.
కొక్కొండ సమత రెడ్డి విద్యార్థులకు కష్టం చాకచక్యంగా పనిచేయాలని ప్రేరణ ఇచ్చారు. నిరంతర శ్రమతో విజయం సాధ్యమవుతుందని తెలిపారు. ఏటీఎం జి.వి.ఆర్. సంస్థ యాజమాన్యం నిర్మించిన విశాల వేదికను స్మరించుకున్నారు. తల్లిదండ్రుల అమూల్య సహకారం, ఉపాధ్యాయుల అశ్రాంత శ్రమ, ప్రతిభ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలకమని అభినందించారు.
విద్యార్థులు రంగురంగుల సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. నృత్యాలు, నాటికలు, సంగీత ప్రదర్శనలు సృజనాత్మకత జట్టుభావననుప్రతిబింబించాయి.కార్యక్రమం చివరలో కృతజ్ఞతా ప్రకటనతో ముగిసిందని ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ముఖ్య అతిథులు, ప్రిన్సిపాళ్లు, డీన్స్, తల్లిదండ్రులు, సమన్వయకర్తలు సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పసి పిల్లలపై లైంగిక దాడులు

**33 మంది బాలలకు నరకం చూపిన దంపతులు**
**మరణశిక్ష విధించిన సిబిఐ కోర్టు**

అభంశుభం తెలియని పసి పిల్లలపై కొందరు మానవ మృగాలు లైంగిక వేధింపులకు పాల్పడ్డ కేసులో దంపతులకుమరణశిక్ష పడింది. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారికి కోర్టులు సైతం కఠిన శిక్షలు విధిస్తున్నాయి. తాజాగా ఇలాంటి ఓ కేసు విషయంలో దంపతులకు మరణశిక్ష పడింది. పదేళ్లలో 33 మంది బాలురపై లైంగిక దాడికి పాల్పడటంతో పాటు, ఆ దృశ్యాలను చిత్రీకరించి విదేశాలకు పంపించిన ఈ నరరూప రాక్షస దంపతులకు సరైన శిక్షపడింది. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన రామ్ భవాన్.. చిత్రకూట్ జిల్లాలో గతంలో నీటిపారుదల శాఖలో జూనియర్ ఇంజినీర్‌గా పనిచేశాడు. ఆ సమయంలో తన భార్య దుర్గావతితో కలిసి 2010-2020 మధ్య.. బందా, చిత్రకూట్ ప్రాంతాల్లో బాలురపై లైంగిక దాడులకు పాల్పడ్డాడు. వీరి దారుణాలకు బలైన వారిలో మూడేళ్ల వయసు చిన్నారులు కూడా ఉన్నారు. ఆన్‌లైన్ వీడియో గేమ్స్, బహుమతులు, తినుబండారాల పేరుతో పిల్లలను మభ్యపెట్టి ఇంటికి రప్పించి ఈ దారుణాలకు ఒడిగట్టారు. ఈ దంపతుల దారుణాలకు సంబంధించిన 2 లక్షల వీడియోలు, ఫొటోలను ఇంటర్నెట్ ద్వారా 47 దేశాలకు పంపించారు. నిందితులపై సీబీఐ 2020 అక్టోబరులో కేసు నమోదు చేసింది. మైనర్ బాధితుల పట్ల సీబీఐ దర్యాప్తు సున్నితంగానే కొనసాగింది. రామ్ భవాన్, అతడి భార్యపై 2021 ఫిబ్రవరిలో సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఆ దంపతుల నుంచి ప్రాణాలతో బయటపడిన పిల్లల్లో కొందరి ప్రైవేట్ భాగాలపై గాయాలు అయ్యాయని, వారిలో కొందరు ఏళ్ల తరబడి ఆసుపత్రులలో చికిత్స తీసుకోవాల్సి వచ్చిందని సీబీఐ ఛార్జిషీట్‌లో పేర్కొంది. ఐదేళ్ల పాటు యూపీలోని పోక్సో కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. తాజాగా కోర్టు తుది తీర్పును వెల్లడించింది. దీన్ని అత్యంత అరుదైన కేసుగా పోక్సో కోర్టు అభివర్ణించింది. ఈ కేసులో నిందితులైన మాజీ ఇంజినీరు దంపతులకు మరణశిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించింది. అలానే బాధితులకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని యూపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 21:**
పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన గున్నాల రమ - శ్రీనివాస్ దంపతుల ప్రథమ పుత్రిక వివాహం రామగుండం పెద్దంపేట్ ప్రాంతానికి చెందిన యువకునితో ఈ నెల 22న, ఉదయం 10 గంటల 41 నిమిషాలకి నిశ్చయముగా, పెండ్లి ఖర్చులకోసం అమ్మాయి తల్లిదండ్రులు దాతల సహకారం కోసం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ కోరగా తన వంతు సహాయముగా దాతల సహకారంతో కొంత ఆర్థిక సాయం అందించడం జరిగింది. శనివారం గోదావరిఖని తిలక్ నగర్ ప్రాంతానికి చెందిన సంస్థ ఆర్గనైజర్ ఏకు సమ్మయ్య -రాజకుమారి దంపతులతో పాటు వాళ్ళ కుమారుడు ఏకు అరవింద్ అమ్మాయి వాళ్ళ కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం అందించడం జరిగింది. అనంతరం సురభి శ్రీధర్ మాట్లాడారు. వెలుగు సామాజిక స్వచ్ఛ సంస్థ చేస్తున్న కార్యక్రమాలలో తమ సంస్థ ఆర్గనైజర్లు తమ వంతు సహాయ సహకారాలుగా సహాయ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆడబిడ్డ పెళ్లికి సహాయం అందించాలని కోరగానే సహాయం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలుపుకుంటున్నానని సురభి శ్రీధర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయముగా నిస్సహాయులకు, నిర్భాగ్యులకు, పేదింటి అమ్మాయిల పెళ్లిళ్లకు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవితోపాటు, అమ్మాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన - మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య



**భారతీయ వెలుగు: చీఫ్ బ్యూరో/వికారాబాద్, ఫిబ్రవరి:21,**
ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి మున్సిపల్ ఛైర్ పర్సన్ గడ్డం అనన్య స్వాగతం పలికారు. అనంతగిరి లో జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరం కార్యక్రమంలో పాల్గొనడానికి వికారాబాద్ విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఎస్ ఏపీ కాలేజీలోని హేలిప్యాడ్ వద్ద కలిసి పుష్ప గుచ్ఛం అందించి, స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పిన్న వయస్సులోనే మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన గడ్డం అనన్య కు ప్రతిథి శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,



నాయకులతో కలిసి వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలో అభివృద్ధి పనులకు ప్రత్యేకంగా నిధులను మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేసిన చైర్ పర్సన్ గడ్డం అనన్య.?

# విద్యార్థుల లైంగిక దాడి..!



**భారతీయ వెలుగు ప్రతినిధి కర్నూలు:**
గురుకులంలో సభ్య సమాజం సిగ్గుపడే ఘటన.. 8వ తరగతి బాలుడిపై సీనియర్ విద్యార్థుల లైంగిక దాడి..!
కర్నూలు జిల్లాలో సభ్య సమాజం సిగ్గుపడే దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. గురుకుల పాఠశాలలో 8వ విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు లైంగిక దాడికి పాల్పడ్డారు. గత కొన్ని రోజులుగా జరుగుతున్న దారుణంతో బాలుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో బాలుడిని కళాశాల సిబ్బంది ఆసుపత్రికి తరలించి రహస్యంగా చికిత్స అందిస్తున్నారు.కర్నూలు జిల్లాలో సభ్య సమాజం సిగ్గుపడే దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. గురుకుల పాఠశాలలో 8వ విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు లైంగిక దాడికి పాల్పడ్డారు. గత కొన్ని రోజులుగా జరుగుతున్న దారుణంతో బాలుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో బాలుడిని కళాశాల సిబ్బంది ఆసుపత్రికి తరలించి రహస్యంగా చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.కర్నూలు జిల్లా ఆలూరు మండలం అరికేరా గురుకులం కళాశాలలో ఈ దారుణం చోటు చేసుకుంది. 8వ తరగతి చదువుతున్న ఒక బాలుడిపై సీనియర్ విద్యార్థులు లైంగిక దాడికి తెగబడ్డారు. కొన్ని రోజులుగా ఈ తతంగం కొనసాగుతోంది. రోజుల తరబడి లైంగిక దాడి భరించలేక బాధిత విద్యార్థి కళాశాల యాజమాన్యంకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలోనే శుక్రవారం (ఫిబ్రవరి 20) రాత్రి మరోమారు విద్యార్థిపై సీనియర్లు లైగింక దాడికి తెగబడ్డారు. దీంతో తీవ్ర అస్వస్థతకు గురైన బాలుడిని ఆలూరు ఆసుపత్రికి తరలించి రహస్యంగా తరలించిన గురుకుల పాఠశాల సిబ్బంది చికిత్స అందిస్తున్నారు. విషయం బయటకు పొక్కడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

భారతీయ తెలుగు
ఆదివారం ఫిబ్రవరి 22, 2026

## కరీంనగర్ పట్టణ ఆవోప ఆధ్వర్యంలో వైశ్య కార్పోరేటర్లకు సన్మానం.



**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 21**
కరీంనగర్ పట్టణ ఆవోపా అధ్యక్షులు నలమాసు సుదర్శనం ఆధ్వర్యంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ నుండి ఎన్నిక కాబడిన ఆర్య వైశ్య కార్పోరేటర్ వంగల పవన్ , 57వ డివిజన్ నుండి ఎన్నిక కాబడిన ఆర్యవైశ్య కార్పొరేటర్ కొలిపాక రమ్య శ్రీనివాసు ను పట్టణ ఆవోపా పాలకవర్గం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శేష వస్త్రం , పూల మొక్క తో ఘనంగా సన్మానించడం జరిగింది. ఎన్నిక కాబడిన కార్పొరేటర్లు మాట్లాడుతూ సమాజ సేవలో తామెప్పుడు ముందుంటామని, కరీంనగర్ పట్టణ ఆవోపా నిర్వహిస్తున్నటువంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నలుమాచు చంద్రశేఖర్, గజవాడ శ్రీనివాస్, కోశాధికారి కట్కూరి చంద్రశేఖర్, ముస్త్యాల సతీషకుమార్.,అయిత యోగేంద్ర ప్రసాద్, పుల్లూరు రవీందర్, బీవీ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత దృక్పథంతో తన సొంత ఖర్చుతో వాటర్ బాటిల్స్ ను విద్యార్థులకు పంపిణీ చేసిన

» సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలు కె. వరలక్ష్మి
» అభినందించిన వెల్దుర్తి పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య
» ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యం .సృజన







**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 21**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల వెల్దుర్తి నందు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న కే. వరలక్ష్మి పాఠశాలలో ఒకటి నుండి ఐదవ తరగతి వరకు చదువుతున్న 98 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్ ను శనివారం నాడు పంపిణీ విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతన సొంత ఖర్చులతో సుమారు 8 వేల రూపాయలు విలువ గల వాటర్ బాటిల్స్ లను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందని వారు తెలియజేశారు అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య మాట్లాడుతూ తన సొంత ఖర్చులతో సెకండరీ గ్రేడ్ గా పనిచేస్తున్న కె వరలక్ష్మి నీ పత్రిక ముఖ్యంగా అభినందిస్తున్నానని ఆయన తెలియజేశారు. విద్యార్థుల కు దాహం వేస్తే త్రాగే నీరు నలల వద్దకు వెళ్లి గ్లాస్ ద్వారా ఒక్కొక్కరు త్రాగే వారిని అలాంటి ఇబ్బందులు విద్యార్థులకు కలవకుండా ఆమె ఒక సందేశ్మ కంగా విద్యార్థులు మంచినీరు తాగడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమకు వచ్చిన ఆలోచన మాకు మా తోటి ఉపాధ్యాయులకు ఎటువంటి ఆలోచనలు రాకముందే వారు విద్యార్థులపై మమకారంతో విద్యార్థులు అంటే ఎవరో తమ కుటుంబంలోని తమ బిడ్డలు గాని భావించి వారికి ఎలాగో ఒకలాగా తమ వంతు సహాయం చేయాలని విధంగా వారికి ఆలోచన రావడం ఎంతో సంతోషకరమని విద్యార్థులు అంటే ఎవరో కాదు ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులలో వారు కూడా ఒక భాగమేనని అందరూ వారిలాగా ఆలోచించి విద్యార్థులపై ప్రేమ అభిమానాలు పెంచుకొని వారికి ఉపాధ్యాయులు ఉండాలని కోరుకుంటున్నానని వారు తెలియజేశారు మంచినీరు త్రాగే విషయంలో విద్యార్థుల ఇబ్బందులు తొలగించినందుకు ప్రత్యేకత కృతజ్ఞతలు అని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యం. సృజన గ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు యన్.రీనారాయ్ కే. దివ్య పాల్గొన్నారు.

## ముల్కనూరులో మెగా వైద్య శిబిరం- పరిశీలించిన కలెక్టర్ .



**భారతీయ వెలుగు– భీమదేవరపల్లి.**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో ఉచిత మెగా వైద్య శిబిరం శనివారం జరిగింది. రోగులకు అందిస్తున్న సేవలను కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జనగామ ప్రభుత్వ వైద్య కళాశాల ఆధ్వర్యంలో చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు అన్ని రకాల రోగాలను వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. పెద్ది వసంత ఫౌండేషన్ ద్వారా ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. వైద్య శిబిరంలో పదకొండు వందల మందికి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఈసీజీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, డి ఎం హెచ్ ఓ అప్పయ్య, స్థానిక సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్, రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్ శాఖలతోపాటు నాయకులు పాల్గొన్నారు.

## నాటి ఇందిరమ్మ రోజులు చూపిస్తున్న రేవంత్ సర్కార్...

- తండ్రి పేరు పెట్టుకోవడం కాదు పేరు ఎలా వచ్చిందో ఆలోచించాలే
- అధికారం మారితే ఊసరవెల్లిలా పోలీసులు దిగజారిపోతుండ్లు
- కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పని చేస్తున్న సింగరేణి అధికారులు
- బాల్క సుమన్‌కు తెలంగాణ ప్రజలు అండగా నిలుస్తరు
- క్యాతన్‌పెల్లి ఘటనపై రాహుల్ గాంధీ జవాబు చెప్పాలే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**భారతీయ వెలుగు ప్రతినిధి మంథని ఫిబ్రవరి 21**
ఆనాడు రాజ్యాంగాన్ని అవమానపర్చిన ఇందిరమ్మ రోజులను మళ్లీ సీఎం రేవంత్ సర్కార్ చూపిస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ 11వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ భీమా గౌడ్ కుటుంబసభ్యులను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, కోరుకంటి చందర్‌తో కలిసి ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాతన్ పల్లిలో మెజార్టీ సాధించి చైర్మన్‌గా ప్రమాణ స్వీకారాన్ని సీఎం, స్థానిక ఎమ్మెల్యేలు కుట్ర పూరితంగా అడ్డుకున్నారని ఆయన అన్నారు. రాజ్యాంగం పట్టుకుని సంవిధాన్ బచావో అంటూ దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఓటుకు నోటు కేసులో ఉన్న రేవంత్‌రెడ్డిని తీసుకువచ్చి సీఎం చేశారని, ఆయన వెంట ఎమ్మెల్యే వివేక్ తిరుగుతూ దొంగలా మారాడని విమర్శించారు.,
స్థానిక ఎమ్మెల్యే తన పేరు వెనుక తండ్రి పేరు పెట్టుకోవడం కాదని, ఆ పేరు ఎలా వచ్చిందని ఆలోచన చేయాలన్నారు. ఆయన తండ్రికి గుడిసెల వెంకటస్వామి అని పేరు వస్తే ఈయన మాత్రం గుడిసెలు తొలగిస్తున్నాడని విమర్శించారు. దొంగ కేసుల్లో ఉన్న రేవంత్‌రెడ్డి వెంట తిరుగుతూ స్థానిక ఎమ్మెల్యే దొంగలాతయారవుతున్నాడనడానికి క్యాతన్‌పల్లిలోని భూమన్న ఇంటిని చూస్తేనే అర్థం అవుతుందన్నారు. భయపెట్టడం, ప్రతీకార చర్యలకు పాల్పడటం సరికాదన్నదే తమ ఉద్దేశ్యమన్నారు. అధికారం మారితే పోలీసుల్లో మార్పు వస్తుందని, ఊసరవెల్లిలా పోలీసులు దిగజారి ప్రవర్తిస్తున్నారని ఆయన అన్నారు. అలాగే సింగరేణి అధికారులు సైతం కాంగ్రెస్ కండువాలు కప్పుకుని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏ పని చెప్పితే ఆ పని చేస్తున్నారని, వాళ్లను ఏనాటికి వదిలిపెట్టేది లేదన్నారు. ప్రజాసంక్షేమం, సుభిక్షమైన తెలంగాణ రాష్ట్రమే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని, పదేళ్ల కాలంలో ఏనాడు ప్రజలను ఇబ్బంది పెట్టలేదన్నారు. అధికారం ఉందికదా అని ఏమైనా చెయవచ్చునుకోవద్దని, లక్షలాది మందిగా తరలివస్తామని ఆయన హెచ్చరించారు. క్యాతన్‌పల్లిలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న విషయాన్ని రాహుల్ గాంధీ కళ్లు తెరిచి చూడాలన్నారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు తెలంగాణ ప్రజలంతా అండగా ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దన్నారు. అయితే మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుకు కట్టుబడి ఉన్న సీపీఐ పార్టీ పోరాట పటిమకు నిదర్శమని ఆ పార్టీనాయకులను ఆయన అభినందించారు.

## దశ దిన కర్మకు హాజరైన శ్యాం ప్రసాద్ లాల్, ఎమ్మార్వోలు



**భారతీయ వెలుగు కరీంనగర్ ఫిబ్రవరి 21**
వూట్కూరి వెంకట్ రెడ్డి రిటైర్డ్ ఎస్ ఐ, వూట్కూరి రాధాకృధాకృష్ణ రెడ్డి విహెచ్పి ప్రాంత గోశాల సంపర్కప్రముఖ్ అమ్మ అయినా వూట్కూరి వెంకటలక్ష్మి దశ దిన కర్మ సందర్భంగా శామ్ ప్రసాద్ లాల్ ఐఏఎస్ , ఎమ్మార్వో లు శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి హాజరై నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుభాష్ చందర్ ప్రాంత గోరక్ష ప్రముఖ్, ఆదిమూలం విద్యాసాగర్ విహెచ్పి జిల్లా కార్యదర్శి, స్వరూప రాణి విహెచ్పి జిల్లా ఉపాధ్యక్షురాలు, తోట రాజేందర్ విహెచ్పి జిల్లా సహకార్యదర్శి, తోట ప్రదీప్ కుమార్ భజరంగ్ దళ్ విభాగ్ ప్రముఖ్, గుజ్జెంటి రాజేందర్ భజరంగ్ దళ్ జిల్లా కో కన్వీనర్, అడ్డాగాట్ల శ్రీనివాస్, జిల్లా సురక్ష ప్రముఖ్, పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ వర్క్ షాప్ నిర్వాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన

- రాష్ట్ర కార్యదర్శి కొప్పు భాష
- మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్ దాస్ మల్లేష్ గౌడ్







**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 21**
మెదక్ జిల్లా జాతీయ జనతా పార్టీకార్యాలయంలో మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ వర్క్ షాప్ హోదా నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొప్పు భాష రావడం జరిగింద నివర్క్ షాప్ కు సంబంధించి తగు సూచనలు కార్యకర్తలకు అందించడం జరిగిందని అదేవిధంగా నూతనంగా ఎన్నికైన వార్డు కౌన్సిలర్లు నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ భూచేష్ యాదవ్ కౌన్సిలర్లు శంకర్ గౌడ్, శ్రీకాంత్ నిరంజన్ దాస్ కు భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా శాఖ తరపున సన్మానించడం జరిగిందని తెలియజేశారుఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి బొక్క నరసింహారెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు సర్పంచ్ శ్రీనివాస్ ఈర్ల రంజిత్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు గారు ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు వార్డు కౌన్సిల్ శంకర్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు నర్సాపూర్ వైస్ చైర్మన్ భూచేష్ యాదవ్ జిల్లా కార్యదర్శి కల్కి నాగరాజు సర్పంచ్ బాలరాజు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సంగీత మహిళా మోర్చా మల్లికా నూతన సర్పంచులు నూతన వార్డు కౌన్సిలర్లు మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## దిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్ ఆలయాలే లక్ష్యంగా దాడికి స్కెచ్

**నిఘా వర్గాల హెచ్చరికలు జారీ**
**ఇతర నగరాల్లోనూ పేలుళ్లకు కుట్ర**

దేశ రాజధాని దిల్లీలో మరోసారి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తయిబా(రామ) కుట్ర పన్నింది. ఈ మేరకు నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో దిల్లీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. దిల్లీలోని ఎర్రకోట, చాందినీ చౌక్ ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలే లక్ష్యంగా ఎల్?ఈటీ దాడులకు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. చాందినీ చౌక్ ప్రాంతంలోని ఒక దేవాలయంపై ఐఈడీతో దాడి చేసేందుకు ఉగ్రవాదులు వ్యూహం పన్నుతున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఫిబ్రవరి 6న పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లోని ఒక మసీదులో జరిగిన పేలుడుకు ప్రతీకారంగా, భారత్‌లోని ప్రముఖ ధార్మిక స్థలాలపై దాడులు చేయాలని లష్కరే ప్లాన్ చేస్తోందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. కేవలం దిల్లీలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలు కూడా ఉగ్రవాదుల హిట్ లిస్టులో ఉన్నట్లు తెలుస్తోంది. గత ఏడాది నవంబర్ 10న ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో 12 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఆ ఘటనపై దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో మరోసారి ఎర్రకోట పరిసర ప్రాంతాలపై ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు రావడం దేశ రాజధానిలో కలకలం రేపుతోంది.

## పట్టుపురుగుల పెంపకం సాగు విధానం పై రైతులకు క్షేత్రస్థాయి అవగాహన కల్పించిన

» వెల్దుర్తి మండలవ్యవసాయ అధికారిని ఝాన్సీ





**భారతీయ వెలుగు వెల్దుర్తిమాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 21**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం అందుల పల్లి గ్రామంలో ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించిన వెల్దుర్తి మండల వ్యవస్థగా శాఖ అధికారిని ఝాన్సీ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. పట్టుపురుగుల పెంపకం, సాగు విధానంపై రైతులకు క్షేత్రస్థాయి అవగాహన కల్పించడం జరిగిందని. పట్టుపురుగుల పెంపకం ద్వారా రైతులకు అధిక లాభాలు చేకూరుతాయని రైతులకు సూచించారు. పట్టు పురుగుల పెంపక దారులు ఎటువంటి అనుమానాలు కానీ సమస్యలు ఉన్న వారి వద్దకు వచ్చి వివరాలను తెలుసుకుంటే మా వ్యవసాయ శాఖ అధికారులు వారికి సలహాలు ఇచ్చిన వాటిని కచ్చితంగా పాటిస్తే పట్టుపురుగుల పెంపక సాగు విధానంపై మా సిబ్బంది తెలియజేయడం జరుగుతుందని వారు తెలియజేశారు వెల్దుర్తి మండల రైతులు మీరు పండించినటువంటి మండల లో ఎటువంటి లుచుకులు గాని మీకు అనుమానాలు ఉంటే నేరుగా వ్యవసాయ కార్యాలయానికి వచ్చి మీకు ఉన్నటువంటి సమస్యలను వివరంగా తెలిపితే వ్యవసాయానికి సంబంధించిన సమస్యలు మీకున్నటువంటి వాటిని దేశ దానికి ఎల్లవేళలా అందుబాటులోని ఉంటామని వారు తెలియజేశారుఈ కార్యక్రమంలో అందుల పల్లి సర్పంచ్ యాదుల్ వ్యవసాయ అధికారులు చంద్రవేణి సాయికిరణ్ సైదులు సింధు రైతులు మాలోవత్ పెంట్యాఅధికారులతో పాటు శాస్త్రవేత్తలు, అందుగులపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు

# విద్యా విహారంగా కాకతీయ వన విహార్‌ను సందర్శించిన అల్టిట్యూడ్ విద్యార్థులు

**●విద్యార్థులకు అడవుల ప్రాముఖ్యత వివరించిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు**

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 21
భారతీయ వెలుగు





ఎల్కతుర్తి మండలంలోని అల్టిట్యూడ్ హై స్కూల్ విద్యార్థులు కాకతీయ వన విహార్ ను విద్యా విహారంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు విద్యార్థులకు అటవుల ప్రాముఖ్యత, అటవీ సంపద ప్రయోజనాలు, సంరక్షణ అవసరంపై విస్తృతంగా అవగాహన కల్పించారు.సుమారు 89 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న కాకతీయ వన విహార్‌లో అనేక రకాల ఔషధ మొక్కలు, విభిన్న జాతుల చెట్లు మరియు విశాలమైన లోటస్ పాండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రకృతి మధ్యలో విద్యార్థులు సంచరిస్తూ వృక్షజాలం, పక్షిజాలం, జీవ వైవిధ్యం గురించి తెలుసుకున్నారు. పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు వారికి ప్రత్యేక ఆనందాన్ని కలిగించాయి.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అటవులు భూమికి ఊపిరితిత్తుల వంటివని, అవి ఆక్సిజన్‌ను విడుదల చేసి కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించడం ద్వారా గాలి కాలుష్యాన్ని తగ్గిస్తాయని వివరించారు. అటవులు వర్షపాతం సమతుల్యతకు దోహదపడటమే కాకుండా భూక్షయాన్ని అరికట్టి నేల సారాన్ని కాపాడుతాయని తెలిపారు. అడవులు తగ్గిపోవడం వల్ల వన్యప్రాణులు తమ నివాసాలను కోల్పోయి గ్రామాల వైపు వస్తున్నాయని, కనుమరుగవుతున్న జంతు జాతులను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ చెట్లు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి వనరులను సంరక్షించడం ద్వారా అటవులను కాపాడాలని సూచించారు.పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ చిన్ననాటి నుంచే పిల్లల్లో పర్యావరణంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అటవుల వల్ల వర్షాలు, ఔషధ సంపద, కలప, పండ్లు, తేనె వంటి అనేక సహజ వనరులు లభిస్తాయని తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలను ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మరింతగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ప్రకృతి పరిరక్షణపై చైతన్యం పొందారు. అటవుల ప్రాధాన్యం గాలి కాలుష్య నియంత్రణ, వర్షపాతం సమతుల్యత, జీవ వైవిధ్య పరిరక్షణ, భూక్షయం నివారణ, వన్యప్రాణుల రక్షణ వంటి అంశాల్లో కీలకమని వివరించారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు, పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి,ఉపాధ్యాయులు మమత, స్వప్న, కావ్య, కవిత, అనుష తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల సమస్యలు స్వయంగా తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు...





**పరిష్కారానికి హామీ...**

భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:
మణుగూరు మండలంలోని శివలింగాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం సందర్శించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆశా వర్కర్లతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే వారి సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. శివలింగాపురం ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కొత్త ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీ హెచ్ సీ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని ఆశా వర్కర్లు ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తున్నారని కొనియాడుతూ, వారి సేవలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్ ,మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనారిటీ అధ్యక్షులు రహీం పాషా ,సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్ , పోలమూరి రాజు, సామ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ గణేశ్ రెడ్డి పాతూరి వెంకన్న ,రామ్ రెడ్డి ,జీవి, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఐతనబోయిన సతీష్ ,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిరియాల చైతన్య నాయుడు ,హరికృష్ణ, జగన్ ,నిరుడు రాంబాబు, జీవరత్నం ,ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితికి ఎన్నికైన భాష బోయిన సంతోష్, వుట్కూరి ప్రణీత్ గౌడ్

**●నాలుగో మహాసభల్లో ఎల్కతుర్తి మండలానికి విప్లవ ఘనత**

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 21
భారతీయ వెలుగు



(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు నిజామాబాద్లో ఫిబ్రవరి 18, 19, 20 తేదీలలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ మహాసభల్లో ఎల్కతుర్తి మండలానికి చెందిన యువ విద్యార్థి ఉద్యమ నాయకులు భాష బోయిన సంతోష్ మరియు వుట్కూరి ప్రణీత్ గౌడ్ రెండోసారి రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నిక కావడం మండలానికి, జిల్లా విద్యార్థి ఉద్యమానికి గర్వకారణంగా నిలిచింది. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన భాష బోయిన సంతోష్ గత కొన్నేళ్లుగా విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్నారు. మండల కమిటీ సభ్యునిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ రాష్ట్ర స్థాయికి ఎదగడం ఆయన అంకితభావానికి నిదర్శనం.హాస్టల్ సమస్యలు, ఫీజు బకాయిలు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమాలపై నిరంతర పోరాటాలు నిర్వహించారు. విద్య హక్కు రాజ్యాంగబద్ధమైన హక్కు అనే అవగాహనతో విద్యార్థుల గొంతుకగా నిలుస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ రాష్ట్ర స్థాయిలో రెండోసారి ఎన్నిక కావడం విశేషం.ఆయన తండ్రి భాష బోయిన వీరప్ప తాడిత, పీడిత వర్గాల సమ సమాజ స్థాపన కోసం పోరాడుతూ అమరుడైన ఉద్యమకారుడు. ఆ ఉద్యమ వారసత్వాన్ని స్ఫూర్తిగా తీసుకుని సంతోష్ విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.ఈ సందర్భంగా వుట్కూరి ప్రణీత్ గౌడ్ ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామానికి చెందిన వుట్కూరి ప్రణీత్ గౌడ్ గత 12 సంవత్సరాలుగా విద్యార్థి ఉద్యమంలో సక్రియంగా పాల్గొంటూ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎదిగారు. విద్యార్థి హక్కులు, సమాన విద్యావకాశాలు, సామాజిక న్యాయం కోసం నిర్వహించిన పోరాటాలు విశేష గుర్తింపు పొందాయి.ప్రస్తుతం ఆయన ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన తండ్రి వుట్కూరి రాములు ఉద్యమకారుడిగా,(సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యుడిగా మరియు రైతు సంఘం రాష్ట్ర నాయకుడిగా పనిచేస్తుండటం కుటుంబ ఉద్యమ పూర్వాపరాలను తెలియజేస్తుంది.ఎల్కతుర్తి మండలానికి గర్వకారణం,విప్లవ స్ఫూర్తికి నాందిఎల్కతుర్తి మండలానికి చెందిన ఇద్దరు యువ నాయకులు రాష్ట్ర సమితిలో రెండోసారి ఎన్నిక కావడం యువతలో సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది కేవలం వ్యక్తిగత విజయమే కాకుండా గ్రామీణ ప్రాంతాల నుండి విప్లవ భావజాలంతో ఎదుగుతున్న విద్యార్థి ఉద్యమానికి గుర్తింపు.విద్యను వ్యాపార వస్తువుగా మార్చే విధానాలపై, సామాజిక అసమానతలను పెంపొందించే శక్తులపై మరింత దృఢంగా పోరాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభావవంతమైన ఉద్యమాలు చేపట్టాలని మహాసభలు పిలుపునిచ్చాయి.వీరి నాయకత్వంలో విద్యార్థి ఉద్యమం మరింత బలపడాలని, సమాన విద్యా హక్కు సాధన దిశగా పోరాట పంథా కొనసాగాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## సర్పంచులకు రెండవ విడత ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం సంపూర్ణం





**●గ్రామాలలో పారదర్శకతతో మంచి పాలన అందిస్తాము**
**●వల్భాపూర్ గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేతా శ్రీనివాస్**

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 21 భారతీయ వెలుగు
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలానికి చెందిన వల్లభాపూర్ గ్రామ సర్పంచ్ పొన్నగంటి శ్వేతా శ్రీనివాస్ మాట్లాడుతూ..నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాలలో పారదర్శకతతో కూడిన సమర్థవంతమైన పాలన అందించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డిఆర్డీవో) మేన శ్రీను సూచించినట్లు తెలిపారు.జిల్లాలోని సర్పంచులకు నిర్వహించిన రెండవ విడత ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం హసన్పర్తిలోని విస్తరణ శిక్షణ కేంద్రంలో ముగిసింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు చురుకుగా పనిచేయాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు కావాలని సూచించారు.
పంచాయతీరాజ్ చట్టం పరిధిలో తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, గ్రామ పన్నుల వసూళ్లు నూరుశాతం జరగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. శిక్షణలో పొందిన జ్ఞానాన్ని ఆచరణలో పెట్టి రాబోయే ఐదేళ్లలో గ్రామాలను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని సర్పంచులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పుల్లూరు శ్రీధర్ రావు అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం కోసం కృషి చేయాలి.

**●గాంధీజీ స్ఫూర్తితో యువకులు ముందుకు సాగాలి.**
**●మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**

మహేశ్వరం, ఫిబ్రవరి 21,
భారతీయ వెలుగు న్యూస్:



గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. శనివారం దిలావర్ గూడ గ్రామపంచాయతీ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సభావత్ మంజుల చత్రు నాయక్ అధ్యక్షత న జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయులను స్మరించుకోవాలని అన్నారు. మన దేశానికి స్వాతంత్రం రాకపోతే మన బతుకుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉండేదని అన్నారు. అహింస మార్గాన్ని విడనాడాలని గాంధీ చూపిన బాటలో పయనించాలని చెప్పారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం రావాలంటే గ్రామాలు అభివృద్ధి చెందాలని ఆమె అన్నారు. ఎన్నికల అప్పుడే రాజకీయాలు ఉండాలని కొందరు ప్రతిదానికి రాజకీయ స్వార్థంతో చూస్తున్నారని ఆమె మండిపడ్డారు. రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. గ్రామపంచాయతీ ఆవరణలో గాంధీజీ పేరు మీద ఒక గ్రంథాలయం ఏర్పాటు చేసి యువకులు రెండేసి బుక్కుల చొప్పున డొనేషన్ గా అందివ్వాలని ఆమె యువకులకు సూచించారు. గ్రామపంచాయతీ బిల్డింగ్ కోసం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. మహాత్మ గాంధీ విగ్రహ దాతలను నరసింహ, బుచ్చయ్య, శ్రీశైలం లను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వర రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోత్ రాజు నాయక్, నాయకులు హనుమగల్ల చంద్రయ్య, సుధాకర్ రెడ్డి, గుత్తి పాండు, ప్రభాకర్, ఉపసర్పంచ్ స్వామి, సర్పంచ్ బండారు లింగం, దయాల శీను, గ్రామ నాయకులు శేఖర్, యాదయ్య, కుమార్, యువకులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్‌తో రైతులకు తీవ్ర ఇబ్బందులు

**●రైతులు యాప్ ఎలా ఉపయోగించాలో తెలియక తిప్పలు**
**●ఓటీపీలు పంపి సబ్మిట్ చేసే సరికి నిల్వలు సున్నా**
**●నిమిషాల వ్యవధిలోనే యూరియా నిల్వలు ఖాళీ అవుతున్నాయి**
**●జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు**

ఎల్కతుర్తి పిబ్రవారి 21
భారతీయ వెలుగు



ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రైతు సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి రాములు విమర్శించారు. యూరియా బుకింగ్ కోసం యాప్ ద్వారా సమయం కేటాయిస్తున్నప్పటికీఆ సమయంలో ఓటీపీలు పంపి సబ్మిట్ చేసే సరికి నిల్వలు 'సున్నా'గా చూపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిమిషాల వ్యవధిలోనే యూరియా నిల్వలు ఖాళీ అవుతున్నాయని, దీంతో రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని తెలిపారు.రైతులు సెల్‌ఫోన్ పట్టుకుని యాప్ ఎలా ఉపయోగించాలో తెలియక దిక్కులు చూస్తున్నారని చెప్పారు. గత ఖరీఫ్ సీజన్‌లో కూడా యూరియా కోసం నానా అవస్థలు పడ్డారని, ఇప్పుడు యాప్ విధానం ప్రవేశపెట్టినా రబీ సీజన్‌లో కూడా పరిస్థితి మారలేదని విమర్శించారు.గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది రైతులకు స్మార్ట్‌ఫోన్లు లేవని, ఉన్నవారిలో చాలామందికి యాప్ వినియోగంపై అవగాహన లేకపోవడం వల్ల ఇబ్బందులు మరింత పెరిగాయని పేర్కొన్నారు. ముఖ్యంగా నిరక్షరాస్య రైతులు ఈ విధానంతో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.
అందువల్ల రైతులకు సరిపడా యూరియా నిల్వలను పీఏసీఎస్ కేంద్రాల్లో అందుబాటులో ఉంచి, యాప్ విధానాన్ని సులభతరం చేయాలని, రైతుల ఇబ్బందులను తక్షణమే తొలగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఊట్కూరి రాములు తెలిపారు.

## హిందూ ద్వేషంతో, తన స్థాయికి మించిన ప్రసంగాలతో హిందువులలోద్వేషాలు పెంచి చీలికలు తేకండి

**●చిన్న జీయర్ స్వామీజీ వారికి రామావఝుల విజ్ఞప్తి.**

భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 21
బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.




జగద్గురు ఆదిశంకరాచార్య స్వామి వారు భారతదేశంలో నాలుగు దిక్కులలోచతురామ్నాయపీఠాలను ఏర్పాటు చేశారు. ఈప్రతిష్టతో భారత సనాతన సాంప్రదాయాల గౌరవ ప్రతిష్టలు హిమాలయ శిఖరాలవలె అత్యున్నత స్థాయికి చేరుకున్న విషయం జగద్వితమే, పుష్కర శతాబ్దాలపైగా కోట్లాదిమంది భారతీయులు, విదేశాలలో నివసిస్తున్న కోట్లాది మంది హైందవ సనాతన సాంప్రదాయ వాదులు చతురామ్నాయ పీఠాలైన శృంగేరి, ద్వారక, బదరీనాథ్, పూరి, దివ్య క్షేత్రాలను దర్శిస్తూ జగద్గురు ఆదిశంకరాచార్య స్వామివారిని నేటికీ స్మరిచుకుంటూ జగద్గురుఆదిశంకరా చార్యస్వామివారికి తమ భక్తి ప్రపత్తులను ప్రకటిస్తూనేఉన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సైతం జగద్గురు శంకరాచార్య స్వామి వారినిగుర్తిస్తూ అధికారి కంగాగౌరవిస్తున్న పూజ్య జగద్గురుశంకరాచార్య స్వామి వారిపై చిన్న జీయర్ స్వామి అసత్య ప్రచారాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావఝుల. రవికుమార్ పేర్కొన్నారు.
కోట్లాదిమందిచే ఆరాధించబడుతూ భారత సనాతన సాంప్రదాయాలకు విలువలను పెంచుతూ భారతీయ సాంప్రదాయాలను ప్రపంచవ్యాప్తం చేస్తున్న జగద్గురువులపై అబాండాలు వేస్తూ అసత్య ప్రచారం చేస్తున్న చిన్న జీయర్ స్వామికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గౌరవ పురస్కారాన్ని ఉపసంహరించాలని ప్రజలు కోరుతున్నట్లు రామావఝుల తెలిపారు
స్వాతంత్ర్య పూర్వము ఈస్ట్ ఇండియా కంపెనీ భారతీయులలో చీలికలు తెచ్చి తమ పబ్బం గడుపు కున్నట్లుగా చిన్న జీయర్ తన విష ప్రచారాలతో హిందువులలో చీలికలు తెచ్చే ప్రమాదం కనిపిస్తోందని, ఈ విషయంలో ప్రభుత్వాలు, హిందూ సంస్థలు ప్రత్యేక చొరవ తీసుకొని చిన్న జీయర్ ప్రసంగాలు భవిష్యత్తులో పునరావృతంకాకుండా తగు చర్యలు తీసుకోవాలని హిందూ సమాజం కోరుతున్నట్లు రామావఝులతెలిపారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం ఫిబ్రవరి 22, 2026

# ముఖ్యమంత్రి సహాయ నిధి రెండు లక్షల యాభై వేల రూపాయలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ

**భారతీయ వెలుగు న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 22**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ కి చెందిన అశోక్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సి.ఎం.ఆర్.ఎఫ్ ఎల్ఓసి ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన ఎం ఆర్ ఎఫ్ ఎల్ ఓ సి మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ నార్నె శ్రీనివాసరావు తో కలిసి అందచేసిన ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ కి చెందిన అశోక్



కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సి ఎం ఆర్ ఎఫ్ ఎల్ ఓ సి ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయలు మంజూరి అయినవి అని గాంధీ తెలియచేసారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పిఎసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు . అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని. పిఏసి చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాయి నేనీ చంద్రకాంత్ రావు,మంత్రిప్రగడ సత్యనారాయణ, అష్రాఫ్, మున్నా, గుడ్ల శ్రీనివాస్, నిఖిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పరిశీలించిన యం.ఎల్ .ఏ పాయం

**భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అశ్వాపురం మండలం లో వివిధ ప్రయివేటు ప్రభుత్వ కార్యక్రమాలలో భాగంగా శనివారం జగ్గారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హౌసింగ్ అధికారులు సూచనలు పాటిస్తూ నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసుకోవాలన్నారు. బిల్లుల విషయంలో జాప్యం లేకుండా లబ్ధిదారుల ఖాతాలో జమ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వచ్చే ఏప్రిల్ నెలలో మళ్ళీ నాలుగు వేల ఇళ్లు నియోజకవర్గం వ్యాప్తంగా లబ్ధిదారులకు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత నాది అని ఈ సందర్భంగా బరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్



నాయకులు ఓరుగంటి రమేష్ బాబు, మట్టా వీరభద్రారెడ్డి, బూరెడ్డి వెంకటరెడ్డి, మాదినేని రాంబాబు, సుబ్బారావు, సోడే వెంకటేశ్వర్లు, బాలిన మల్లేష్, తెల్లం వీరభద్రం, వేముల విజయ్, తాటి రాంబాబు, బందారు వెంకటేశ్వర్లు, నూకల సంపత్, కంబాల వెంకన్న, ఆవుల వెంకన్న, పర్శబోయిన సోమలింగం, సోడే నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యప్రదేశ్ బుద్ధ ధర్మ ప్రచార సమితి రాష్ట్ర యాత్ర

**●ఎల్కతుర్తిలో అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు**

**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 21 భారతీయ వెలుగు**

మధ్యప్రదేశ్ రాష్ట్రం నుండి ప్రారంభమైన బుద్ధ ధర్మ ప్రచార సమితి రాష్ట్ర యాత్ర హనుమకొండ జిల్లాలో ఘనంగా కొనసాగుతోంది. శనివారం యాత్ర బృందం ఎల్కతుర్తి మండలానికి చేరుకోగా స్థానికులు హర్షాతిరేకంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని యాత్ర బృందం సందర్శించి ఘనంగా నివాళులర్పించింది. విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ఆశయాలనుస్మరించుకున్నారు. అనంతరం అంబేద్కర్ ప్రాంగణాన్ని పరిశీలించిన నాయకులు అక్కడి స్వచ్ఛత, అభివృద్ధి పనులను అభినందిస్తూ ప్రాంగణం సక్రమంగా నిర్వహించబడుతున్న తీరు



ప్రశంసనీయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు కామెర లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగింది. బుద్ధ ధర్మ ప్రచార సమితి నాయకులు హాజాము సౌరబ్, కేశవ, సోమకుమార్, జోడమజి రాహుల్, సుమన్ భాయ్, రేణుకుంట్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. స్థానిక బౌద్ధ సంఘ సభ్యులు, అంబేద్కర్ అభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా సమితి



నాయకులు మాట్లాడుతూ బౌద్ధ ధర్మంలోని సమానత్వం, మానవతా విలువలు సమాజానికి మార్గదర్శకాలు అని తెలిపారు. అలాగే డా. బి.ఆర్. అంబేద్కర్ చూపిన సామాజిక న్యాయం, విద్య, సంఘటిత శక్తి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా బుద్ధ ధర్మ ప్రచారం చేసి యువతలో చైతన్యం కల్పించడమే తమ యాత్ర ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.కార్యక్రమం అనంతరం బుద్ధ వందనాలతో ముగిసింది.

# మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో జమ్మికుంట విద్యార్థికి అవార్డు



**●అవని నుండి అంతరిక్షం వరకు అంతా సైన్స్ మయం**

**భారతీయ వెలుగు జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 21 ఫిబ్రవరి**

జమ్మికుంట మండలంలో శనివారం రోజున మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.ఈ టాలెంట్ టెస్ట్ లో మండలంలోని 12 ఉన్నత పాఠశాలల విద్యార్థులు టెస్టుకు హాజరయ్యారు. ఈ సెన్స్ టాలెంట్ టెస్టులో జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల విద్యార్థి మిడిదొడ్డి సాయి క్రిష్ణ రెండవ స్థానంలో విజేతగా నిలిచి జిల్లా స్థాయి కి ఎంపిక కావడం మూలంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ సైన్స్ అంటే మూఢ విశ్వాసాలను తొలగించి ఆధునిక టెక్నాలజీ, సాంకేతిక నైపుణ్యాల వైపు వెళ్లడమే సైన్స్ యొక్క ప్రధాన



ఉద్దేశ్యం అని విద్యార్థులకు సూచించారు. తదనంతరం జమ్మికుంట మండలం ఫిజిక్స్ ఫోరం అధ్యక్షులు ఎం.స్వామి మాట్లాడుతూ అవని నుండి అంతరిక్షం దాకా అంతా సైన్స్ తో ముడిపడి ఉందని, సైన్స్ అంటేనే కృత్యాలు, ప్రయోగాలు, అన్వేషణలు చేయడం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.సామాజిక రుగ్మతలను రూపుమాపుతూ సైన్స్ సబ్జెక్టులో విద్యార్థులందరూ రాణించాలని కోరారు.సైంటిస్టుల జీవితగాథలను పఠిస్తూ వారిని ఆదర్శంగా తీసుకొని జీవితం లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండలం ఫిజిక్స్ ఫోరం టీచర్లు సంతోష్ కుమార్, యం. స్రవంతి మేడం సూచించారు. విజేత యం. సాయి క్రిష్ణ రెండవ స్థానంలో నిలవడంతో జమ్మికుంట (టౌన్) ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# బిజిగిరి ఉన్నత పాఠశాలలో పేరెంట్ టీచర్స్ సమావేశం

**●పిటిఎం సమావేశానికి హాజరైన జమ్మికుంట తహాసిల్దార్**

**భారతీయ వెలుగు జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 21 ఫిబ్రవరి**

జమ్మికుంట మండలంలోని బిజిగిరి ఉన్నత పాఠశాలలో శనివారం రోజున ప్రధానోపాధ్యాయులు యం. హేమలత అధ్యక్షతన పేరెంట్ టీచర్స్ సమావేశం జరిగింది. ఇట్టి (పి.టి.యం) పేరెంట్ టీచర్స్ సమావేశానికి స్థానిక జమ్మికుంట మండల తహాసిల్దార్ (యం.ఆర్.ఓ) ప్రత్యేకంగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా తహాసిల్దార్ మాట్లాడుతూ మార్చి నెలలో ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షల నిమిత్తం విద్యార్థినీ, విద్యార్థులు



చదువులపై శ్రద్ధ కనబరచి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.తప్పనిసరిగా స్పెషల్ క్లాసులు నిర్వహించాలని టీచర్లను కోరారు. విద్యార్థులందరూ ప్రత్యేక క్లాస్ లకు హాజరు కావాలని ఉపాధ్యాయులతో మమేకమై చదువు పట్ల శ్రద్ధ కనబరచాలని కోరారు. తదనంతరం బిజిగిరి ఉన్నత పాఠశాల ఆవరణలో గల ప్రాథమిక పాఠశాల



(ప్రైమరీ స్కూల్) ను కూడా పర్యటనలో భాగంగా సందర్శించి విద్యార్థులకు కుర్చీలు (ఫర్నిచర్) బహూకరించడం జరిగింది. ఇట్టి సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారిణి మంథెన హేమలత మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు గ్రామ సర్పంచి, వార్డు సభ్యులు హాజరై విజయవంతం చేశారు.

# సంఘ సభ్యుని కుమార్తె వివాహానికి పది10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం.





**భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 21 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం వారు సంఘ సభ్యులు తమ కుమార్తెల వివాహాలు జరుపుకుంటున్న సమయంలో కన్యాదాతకు పురోహిత సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించడం దశాబ్ద కాలంగా ఆనవాయితీగా వస్తోంది. ఫిబ్రవరి 21వ నిమిషములకు భద్రాచలం పద్మశాలి సత్రంలో జరిగిన పురోహితులు ప్రతాపురం. శ్రీనివాసాచార్యుల కుమార్తె శ్రీశ్రీ చి శ్రీశ్రీ భువన చంద్రిక వివాహం ,, చి,, కిరణ్ కుమార్ తో జరిగింది ఈ సందర్భంగా బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామావఝుల. రవికుమార్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం కన్యాదాత శ్రీనివాసాచార్యులకు కళ్యాణ మండపం వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతా పురం. నరసింహాచార్యులు, సౌ మిత్రి. శేషాచార్యులు, బాదంబరి. కృష్ణ శర్మ, బి. రామాచార్యులు, తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# మంత్రి పొంగులేటి చొరవతో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు...

**●కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సొంత ఇంటి కల సహకారం.**

**●అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు.**

**●ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య.**

**భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు, గ్రామపంచాయతీ రైతు వేదిక వద్ద మండల ఎంపీడీవో అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఐటీడీఏ ద్వారా 293 మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై ఇందిరమ్మ ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పేద వారి సొంత ఇంటి కలను





సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే కనకయ్య అన్నారు.పేద ప్రజలందరికి ఉచిత విద్యుత్,ఫ్రి బస్,ఇందిరమ్మ ఇళ్ళు,రేషన్ కార్డులు,సన్నబియ్యం వంటి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. టేకులపల్లి మండలంలో ప్రజా రవాణాకు ఇబ్బంది కలుగకూడదు అనే ఉద్దేశంతో రాంపురం,కిష్టారం,మొక్కంపాడు తదితర గ్రామాలలో బ్రిడ్జిల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. అనీ తెలిపారు.గత ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే ఈ ప్రాంతానికి ఎమి చేయలేదు అని,ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు,ఒక్క ఇళ్ళు కట్టించలేదు,అని ప్రతిపక్ష తెరాస పార్టీని ఎద్దేవ చేశారు.మరల ఏప్రియల్ నెలలో మంత్రి పొంగులేటి నాయకత్వంలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం,అని హామీ ఇచ్చారు. టేకులపల్లి మండలంలో రొళ్ళపాడు,తడికలపుడి ప్రాంతాలను ప్రజా విహర ప్రాంతాలుగా మర్చేందుకు ప్రతి ఫాధనలు పంపడం జరిగిందని తెలిపారు.ప్రజలకు మంచి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరి ఆశీస్సులు ఉండాలి అని కోరారు.వారి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్,ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు,టేకులపల్లి మండల పార్టీ అధ్యక్షులు భుక్యా దేవా నాయక్,స్థానిక సర్పంచ్ ఫూల్ బంతి రవి నాయక్,ఆత్మకమిటి చైర్మెన్ మంగిలాల్ నాయక్,పలు గ్రామాల సర్పంచులు,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# అనిల్ కుమార్ ని పరామర్శించిన మైనంపల్లి హనుమంతరావు

**●కాంగ్రెస్ పార్టీ లీడర్ అనిల్ కుమార్ కు అండగా నిలిచిన మైనంపల్లి హనుమంతరావు**

**●ముస్లిం మైనార్టీలకు ద్విచక్ర వాహనాలు పంపిణీ**

**మల్కాజిగిరి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 21**

ఈరోజు గౌతమ్ నగర్ 182 డివిజన్లో మైనంపల్లి హనుమంత రావు పర్యటించడం జరిగింది. దయానంద్ నగర్ లో నివాసం ఉంటున్నటువంటి కాంగ్రెస్ పార్టీ లీడర్ అనిల్ కుమార్ కి గత కొద్దిరోజుల నుండి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నటువంటి అనిల్ ని పరామర్శించి అతని హాస్పిటల్ ఖర్చు సహాయం చేస్తానని చెప్పడం జరిగింది... ముస్లిం మైనార్టీలకు ద్విచక్ర వాహనాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మన ప్రభుత్వం



చేస్తున్నటువంటి మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని మైనంపల్లి హనుమంత రావు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది

# శ్రీశ్రీశ్రీ శివ రామాశీజనేయ స్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట శివరామాశీజనేయస్వామి అశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి

**భారతీయ వెలుగు న్యూస్ / మహేశ్వరం ప్రతినిధి:**

మహేశ్వరం మండల వరిధిలోని దుబ్బచర్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ శివరామాంనేయస్వామి దేవస్థానములో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమనకు సర్పంచ్ ఏరువ లిల్లీమెరి స్లీవారెడ్డి కలిసి ముఖ్యఅతిధిగా హాజరైన డిప్యూటి ఫ్లోర్ లీడర్, మాజీమంత్రి మహేశ్వరం



ఎమ్మెల్యే సబితాంద్రారెడ్డికి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సబితారెడ్డికి ప్రసాదాలు శాలువ జ్ఞాపికను అందజేశారు. ఈసందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ దుబ్బచర్ల గ్రామంలో ఆహ్లాద కర వాతావరణంలో శ్రీశ్రీశ్రీ శివరామాయినేయ స్వామి దేవస్థానము నిర్మాణం బాగుందని ప్రజలందరూ భక్తి భావం దైవచింతన కలిగి ఉండాలని భక్తి మార్గం అంటే భగవంతునిపై అచంచలమైన ప్రేమ శరణాగతితో కూడిన అధ్యాత్మిక ప్రయాణమన్నారు. శివరామాంజనేయ స్వామి ఆశీస్సులు నియోజకవర్గంపై ఉండాలని స్వామి ఆశీస్సులతో



ఇక్కడి ప్రజలు పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో, అయురారోగ్యలతో చూడాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు దేవాలయ నిర్మాణ వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు ఎ.రాంరెడ్డి, ఎంనవీన్, .అంబయ్యయాదవ్, కె.చంద్రయ్య ముదిరాజ్.బి.లింగం, ఎ.రాజునాయక్.డి.శ్రీను. హెచ్.చంద్రయ్య దుబ్బచర్ల ఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామపెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు రైతు వేదికల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న దృశ్యాలు బాధాకరం

- యూరియా యాప్‌తో రైతులకు అగ్ని పరీక్ష
- బీజేపీ ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు చదిరం రాకేష్

ఎల్కతుర్తి న్యూస్ ఫిబ్రవరి 21 భారతీయ వెలుగు

మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆదేశాల మేరకు జరిగిన విలేకరుల సమావేశంలో రాకేష్ మాట్లాడుతూ..యూరియా సరఫరాలో పారదర్శకత పేరుతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ రైతులకు వరంగా కాక భారంగా మారిందని బీజేపీ మండల ఎస్సీ మోర్చ అధ్యక్షుడు చదిరం రాకేష్ తీవ్రంగా మండిపడ్డారు కొందరు కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, యాప్ అమలులో ఉన్న లోపాలను దాచిపెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేస్తున్నప్పటికీ సరఫరా ఆలస్యమవుతోందని, కొందరు రైతులు పలుమార్లు రైతు వేదికల చుట్టూ తిరగాల్సి వస్తోందని తెలిపారు యాప్ ప్రచారం గట్టిగా చేస్తున్నారు కానీ రైతులకు యూరియా మాత్రం దొరకడం లేదు అని విమర్శించారు గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్



సమస్యలు సర్వర్ డౌన్ అవడం ఓటీపీ రాకపోవడం వంటి కారణాలతో రైతులు రోజులు తరబడి తిరుగుతున్నారని ఆరోపించారు పంటల కీలక దశలో యూరియా కోసం రైతులు రైతు వేదికల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న దృశ్యాలు ఆందోళనకరమని పేర్కొన్నారు. పంటలేమో ఎండిపోతున్నాయి యాప్ మాత్రం తిరుగుతోంది మండలంలోని ఒక చిన్న రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ మూడుసార్లు యాప్ లో నమోదు చేశాం ప్రతి సారి ఏదో లోపం చూపిస్తోంది పంటకు ఇప్పుడే ఎరువు అవసరం ఆలస్యం అయితే నష్టం మాది అని వాపోయాడు మరో వృద్ధ రైతు మాట్లాడుతూ మాకు స్మార్ట్‌ఫోన్ లేదు పిల్లలపై ఆధారపడాల్సి వస్తోంది యాప్ లేకుండా యూరియా ఇవ్వమంటే ఇవ్వడం లేదు" అని తెలిపారు బీజేపీ మండల ఎస్సీ మోర్చ చదిరం రాకేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ మరియు చిన్న రైతులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం నేలమీద పరిస్థితులు తెలుసుకోకుండా డిజిటల్ గణాంకాలతో మాయచేస్తోందని ఆరోపించారు కొరత లేదంటే క్యూలు ఎందుకు రాష్ట్రంలో యూరియా కొరత లేదని చెబుతున్నారు అయితే రైతు వేదికల వద్ద కనిపిస్తున్న క్యూలు ఏంటి సర్వర్ సమస్యలే అయితే వెంటనే పరిష్కారం ఎందుకు చూపడం లేదు అని ప్రశ్నించారు బ్లాక్ మార్కెటింగ్ అరికట్టాలనే పేరుతో రైతులపై అదనపు భారం మోపడం సరికాదని యాప్‌లో లోపాలు సరిచేసే వరకు యాఫ్ లైన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు లేదంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

# అంసాన్ పల్లిలో పకృతి వ్యవసాయ గురించి రైతులకు అవగాహన....








మెదక్ జిల్లా, ప్రతినిధి ,ఫిబ్రవరి21 భారతీయ వెలుగు

కొల్చారం మండలం అంసన్ పల్లి గ్రామపంచాయతీ నందు రైతులకు ప్రకృతి వ్యవసాయం గురించి శనివారం అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ రైతులు మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ పాల్గొనడం జరిగింది అలాగే ఎనగండ్ల రైతు వేదిక నందు రైతులకు ఆత్మ సౌజన్యంతో"రైతుల సామర్థ్య వికాసం, నైపుణ్య అభివృద్ధి మరియు మద్దతు సేవలు" శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏకలవ్య, ఫౌండేషన్ మెదక్ రీజనల్ ఆఫీసర్ చంద్రశేఖర్, కౌడిపల్లి డివిజన్ ఏడిఏ పుణ్యవతి, ఎనగండ్ల క్లస్టర్ ఏవో ఆర్టికల్చర్ డిపార్ట్మెంట్ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

# గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి -- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భారతీయ వెలుగు న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసే దిశగా సమగ్ర ప్రణాళికతో కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. శనివారం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇనిస్టూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాత క్యాంపస్ నందు నిర్వహించిన రెండవ విడత నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచులకు దిశానిర్దేశం చేశారు.జిల్లాలోని అశ్వరావుపేట, దమ్మపేట, దుమ్ముగూడెం, ములకలపల్లి, జూలూరుపాడు, టేకులపల్లి, ఇల్లందు, లక్ష్మీదేవిపల్లి మండలాలకు చెందిన మొత్తం 233 మంది నూతన సర్పంచులకు 17-02-2026 నుండి 21-02-2026 వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడినట్లు కలెక్టర్ తెలిపారు.సర్పంచులు పంచాయతీరాజ్ చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, గ్రామస్థాయిలో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు చట్టబద్ధమైన అధికారాలు మరియు బాధ్యతలను సముచితంగా



వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీల పరిపాలన విధానం, గ్రామాభివృద్ధి కార్యాచరణ ప్రణాళికల రూపకల్పన, బడ్జెట్ నిర్వహణ, ఆర్థిక పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించబడినట్లు తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, సామాజికాభివృద్ధి, పేదరిక నిర్మూలన తదితర సంక్షేమ కార్యక్రమాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలవ్వాలంటే సర్పంచులు నాయకత్వ లక్షణాలతో ముందుండాలని ఆయన అన్నారు. గ్రామాల్లో ప్రాథమిక సదుపాయాల కల్పన, శుద్ధి త్రాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, విద్యుత్ సదుపాయం, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి



సారించాలని సూచించారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం కార్యాచరణలో పెట్టి, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సర్పంచులందరూ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. శిక్షణ పూర్తిచేసుకున్న సర్పంచులకు ఈ సందర్భంగా ధ్రువీకరణ పత్రాలు అందచేశారు .కార్యక్రమం ముగింపు సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు జిల్లా కలెక్టర్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బన్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్రత్ వలి, ఏపీవో రంగ, ఎస్‌బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా పదవ తరగతి పరీక్షలు కొనసాగించాలి....






- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.....

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి21 భారతీయ వెలుగు

జిల్లాలో జరిగే పదవ తరగతి పరీక్షలు పకడ్బందీ ప్రణాళికతో నిర్వహించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించే చీప్ సూపరెంటెంట్, డిపార్ట్మెంటల్ అధికారులకు శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టోరేజ్ పాయింట్ నుండి పరీక్ష కేంద్రానికి ప్రశ్న పత్రాలు తీసుకుపోయే సమయంలో జాగ్రత్తలు వహించి పరీక్ష కేంద్రానికి చేరవేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణ సమయంలో ప్రతి విద్యార్థిని తనిఖీ నిర్వహించిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి పంపించాలని తెలిపారు.

ప్రతి పరీక్ష పరీక్షకు సమయం ఎక్కువగా ఉన్నందున మరుసటి రోజు వచ్చే పరీక్షకు విద్యార్థులను పూర్తిస్థాయిలో సంసిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నగేష్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, పరీక్షల విభాగం అధికారి కరుణాకర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజిరెడ్డి, మండల విద్యాధికారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23వ తేదీ నుండి ప్రజావాణి కార్యక్రమం యధాతథం,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21, 2026:

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23వ తేదీ నుండి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో యధాతథంగా నిర్వహించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించాలని, తమ సమస్యలపై



దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు.

# కళ్యాణం కమనీయం...

- అంగరంగ వైభవంగా పెద్దమ్మతల్లి ఉత్సవాలు...
- బోనాలు శివసత్తుల పోతురాజుల ఆటపాటలతో మారుమోగిన రాంపూర్...

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి 21 భారతీయ వెలుగు

కళ్యాణం కమనీయం పెద్దమ్మతల్లి 4వ వార్షికోత్సవం సందర్భంగా కొల్చారం మండలం రాంపూర్ శనివారం గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద కల్యాణోత్సవంతో పాటు హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముదిరాజు సంఘం సభ్యులతో పాటు గ్రామస్తులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం తో పాటు భక్తులు నమ్మినవారికి కోరికలనుచ్చి పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం పెద్ద ఎత్తున బోనాల ఊరేగింపు జరిపారు. అంతకుముందు సర్పంచ్ సంగమేశ్వర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంగమేశ్వర్ మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల రాంపూర్ గ్రామం పాడి పంటతో పాటు ప్రజలు సుభిక్షంగా ఉండాలని తెలిపారు. గత మూడు రోజుల నుంచి గ్రామంలో పండగ వాతావరణం జరగడం సంతృప్తినిస్తుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి తో పాటు దేవుని దయవల్ల గ్రామం సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు వందలదిమంది భక్తులతో బోనాల ఊరేగింపు కమనీయంగా మారింది .. డబ్బులతో ఆటపాటలతో డీజే సౌండ్ బాక్సులు ముందు యువకులు పెద్ద ఎత్తున డ్యాన్సులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంగిటి పోచయ్య. ఉప సర్పంచ్ శ్రీశైలం ఆకుల రాజు కోడిచనం ప్రశాంత్ ముదిరాజ్ రవి ముదిరాజ్ కృష్ణ గంగరాజు బాలరాజు, ఆంజనేయులు , మంగమ్మ , మంద సోమశేఖర్, నర్సింలు తోపాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రాణిగంజ్ డిపో మేనేజర్ ఏ. శ్రీధర్ జన్మదిన శుభాకాంక్షలు!

21 ఫిబ్రవరి భారతీయ వెలుగు సికింద్రాబాద్ న్యూస్



శ్రీధర్ గారు ఆధ్వర్యంలో డిపో మరిన్ని విజయాలు అందుకోవాలని, ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుందాం. ఈ సందర్భంగా డిపో సిబ్బంది మరియు కార్మికులు కలిసి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది



ఈ వేడుకకు సంబంధించిన ఆర్టీసీ కార్మికులు పూలమాలలతో కేకు కట్ చేయించాడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారు, మహమ్మద్ అలీ, ఏ ఎమ్ ఎఫ్ గోవింద్, సుద్దాల సురేష్, మహమ్మద్ రషీద్, ఎన్ శీను, కంట్రోలర్ మల్లయ్య, సజావుద్దీన్, ఇతరులు

# మురుగునీటి నిలువల దుర్వాసతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మాజీ కార్పొరేటర్

భారతీయ వెలుగు న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 22

కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ శనివారం రోజున సఫ్దర్ నగర్‌లో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను స్థానిక సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాలనీలో నివసిస్తున్న ప్రజలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలను తమ దృష్టికి తీసుకురాటంతో గతంలో మేము జలమండలి జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. మురుగునీటి నిల్వలు,



దుర్వాసన, వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వంటి సమస్యల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పనులు నాణ్యత ప్రమాణాలతో కొనసాగాలని, ఎటువంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు సూచించినట్లు తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగేలా నిరంతరం పర్యవేక్షిస్తానని మాజీ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హమీద్, షానవాజ్, తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320

# కాసుల అనన్యకు ఎస్ఎస్ సీ లో ఓవరాల్ టాపర్ అవార్డు



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 21**
లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ అబిడ్స్ చదివిన కాసుల అనన్య ఎస్ఎస్ సీ పరీక్షల్లో 2024 -25 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఓవరాల్ టాపర్ నిలిచింది. కాచిగూడ ప్రాంతానికి చెందిన కాసుల అనన్యను ఓవరాల్ టాపర్ అవార్డుతో స్కూల్ యాజమాన్యం సత్కరించింది. శనివారం స్కూల్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో మేజర్ శ్రీనివాస్ రావు, రెవరెండ్ బ్రదర్ ఆంథోనీ, బ్రదర్ జాకబ్, మిస్ సాహితి, భూషణ్, కె. భరద్వాజ, సమీర్ భార్గవ, డాక్టర్ యాసర్, అపోలి డిసౌజా లు కాసుల అనన్యకు అవార్డును అందజేసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో అనన్య తల్లిదండ్రులు కాసులు రమణ, కాసుల స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణ

- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో హనుమకొండ, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల అధికారులతో సమీక్షా సమావేశం
- తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 21**
బాలల హక్కుల పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్ పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ , విద్యా, వైద్యారోగ్య, కార్మిక, పోలీస్ శాఖల అధికారులు, బాలల న్యాయ మండలి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ తో నిర్వహించిన సమీక్షా సమావేశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున కమిషన్ సందర్శనలో ఆనేక సమస్యలు గుర్తించామని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేవని, విద్యార్థులకు



నాణ్యమైన ఆహారం అందించడం లేదని, హనుమకొండ, వరంగల్ డీఈవోలు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు.
జిల్లాలో గర్భిణీలు, బాలింతలు, ఇమ్యూనైజేషన్ స్టేటస్ వివరాలను అందించాలని హనుమకొండ డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్యను ఆదేశించారు. బాలల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. అదేవిధంగా బాల్య వివాహాలు చేసే కుటుంబాలను ముందుగానే గుర్తించి వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని, బాల్య వివాహాలపై నివేదికను అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారులకు తెలియజేశారు. త్వరలో బాల్య వివాహ నిషేధ చట్టంపై, బాల్య వివాహాల నిర్మూలనపై, పోక్సో చట్టం పై పెద్ద ఎత్తున అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామని అన్నారు.

ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో బాలల కోసం ప్రత్యేకంగా స్టూడెంట్ వెల్నెస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, దీని ద్వారా వారి మానసిక వికాస స్థాయిలను గుర్తించి అవసరమైన వారికి ఆత్మస్థైర్యాన్ని కల్పించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బాలల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బాలల పరిరక్షణ కమిషన్ సభ్యులు బృందాలుగా మూడు జిల్లాల్లో పర్యటించిన సందర్భంగా వారు గుర్తించిన అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. బాలల పరిరక్షణ కమిటీ చైర్పర్సన్ సీతా దయాకర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ జ్ఞాపికను అందజేశారు. ఈ సమీక్షా సమావేశంలో కమిషన్ సభ్యులు మరిపల్లి చందన, బండి అపర్ణ, కంచర్ల వందన గౌడ్, వచన్ కుమార్, ప్రేమలత అగర్వాల్, డీఆర్వో వైవీ గణేష్, ఆర్డీడీ ఝాన్సీ లక్ష్మీ బాయి , జిల్లా సంక్షేమ అధికారులు విశ్వజ, మల్లీశ్వరి, డిఎంహెచ్వోలు డాక్టర్ అప్పయ్య, డాక్టర్ సాంబశివరావు, అడిషనల్ డీసీపీ ఎన్ రవి, భూపాలపల్లి ఆడిషనల్ ఎస్పీ నరేష్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ లు అనిల్ చందర్ రావు, వసుధ, బాలల న్యాయ మండలి సభ్యులు డాక్టర్ కే గోపికా రాణి, ఎం సుభాష్, ఇంచార్జి డిసిపివోలు ఎస్ ప్రవీణ్ కుమార్, ఉమ, చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ భాస్కర్, జి తిరుపతి, కార్మిక శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరుల స్థూపానికి పులాభిషేకం.. సీఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం

**భారతీయ వెలుగు హైదరాబాద్, ఫిబ్రవరి 21**



తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి ఆధ్వర్యంలో శనివారం అసెంబ్లీ ఎదురుగా గన్ పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి పులాభిషేకం, సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ కి తెలంగాణ ఉద్యమకారులు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టో లో పెట్టిన విధంగా మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు ప్రెస్ లో మాట్లాడుతూ గతంలో చెప్పిన విధంగానే తెలంగాణ ఉద్యమ కారులకు 250 గజముల ఇంటి స్థలం ఇస్తామని ప్రకటించారు. ఈనెలాఖరులో సబ్ కమిటీ ఏర్పాటు చేసి, ఉద్యమకారులకు ఏమేమి కావాలో అన్ని చేస్తామని చెప్పినారు. అందుకు ఉద్యమకారులు అందరూ సంతోషిస్తూ.. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం కట్టుబడి ఉండాలని సుల్తాన్ యాదగిరి మాట్లాడారు. అందుకు గౌరవ సీఎం రేవంత్ రెడ్డి కి ఉద్యమ కారుల తరపున కృతజ్ఞతలు తెలియ చేశారు. కార్యక్రమంలో ఉద్యమ జేఏసీ నాయకులు మోత్కూరు మల్లేష్, అనుముల రవీందర్, రాజు, జానకిరెడ్డి , గిరిబాబు, రాజయ్య, జి. యాదగిరి, కె శ్యామల, డి. వెంకట లక్ష్మీ, భాగ్య, పి.కమల, వి.అరుణ, దేవుడు, ఏ.సమ్మయ్యా, రమేష్, డి.కోటేశ్వరరావు , నారాయణ,సామ్యూల్, ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 21**
పేదల సొంత ఇంటి కళను సాకారం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శనివారం చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి లో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. అనంతరం ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలోనే నిరుపేద ప్రజల సొంత ఇంటి కల వాస్తవ రూపం దాలుస్తున్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 22వేల 500కోట్ల రూపాయలతో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. అందులో భాగంగానే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మొదటి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని, కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహప్రవేశం జరుగుతుండగా మరికొన్ని వివిధ నిర్మాణ దశల్లో ఉన్నట్లు తెలిపారు. 85 శాతం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే





స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం మొదటి స్థానంలో ఉందని వెల్లడించారు. నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి మరొక 3,500 ఇందిరమ్మ ఇల్లు రాబోతున్నాయని తెలిపారు. ఈసారి ప్రభుత్వం లబ్ధిదారులకు కొన్ని వెసులుబాటులు కల్పించిందని అందులో అనుమతులు రాకముందే బేస్మెట్ కట్టుకున్న వాళ్లకు, గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి బేస్మెట్ వరకే నిర్మాణం చేసుకున్న వారికీ సైతం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు అందుకు సంబందించిన జీవో నెంబర్ 96ను కూడా నిన్ననే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని వెల్లడించారు. గతంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయి బేస్మెట్ లెవల్ కట్టుకున్న వారికీ 4లక్షలు, రూఫ్ లెవల్ నిర్మాణం అయిన ఇంటికి 3లక్షల ఆర్థిక సహాయం అందించే విధంగా వెసులుబాటు కల్పించిందని తెలిపారు. రానున్న మూడేళ్లలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ విఠల్ జోషికి మహాకవి పంపన భాషా సేవ విశిష్ట పురస్కారం ప్రధానం



**భారతీయ వెలుగు హైదరాబాద్, ఫిబ్రవరి 21**
అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్షరయాన్ విమెన్ రైటర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం బేగంపేట లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కన్నడ సాహిత్య పరిషత్ తెలంగాణ అధ్యక్షుడు డాక్టర్ విఠల్ జోషి కి మహాకవి పంపన భాషా సేవా విశిష్ట పురస్కారాన్ని మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు ప్రధానం చేశారు. కన్నడ, తెలుగు భాషాభివృద్ధికి విఠల్ జోషి అందిస్తున్న సేవలను గుర్తించి మహాకవి పంపన భాషా సేవ విశిష్ట పురస్కారాన్ని అందజేసినట్లు అక్షరయాన్ విమెన్ రైటర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు అయినంపూడి శ్రీలక్ష్మి తెలిపారు. అవార్డు అందుకున్న అనంతరం విఠల్ జోషి మాట్లాడుతూ.. తెలుగు, కన్నడీయులను మరింతగా ఐక్యం చేయడానికి ఈ అవార్డు దోహదపడుతుందని పేర్కొన్నారు. అవార్డును అందుకోవడంతో తన బాధ్యతను మరింత పెంచినట్లయిందని ఆయన అన్నారు. భవిష్యత్ లో కన్నడ, తెలుగు భాషల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# భారత్-జపాన్ దేశ ప్రజల స్నేహ బంధం అపూర్వం

- భారత సాంస్కృతిక పర్యటనకు విచ్చేసిన జపాన్ బృందానికి ఘన సత్కారం

**భారతీయ వెలుగు హైదరాబాద్, ఫిబ్రవరి 21**
భారత్, జపాన్ దేశ ప్రజల మధ్య స్నేహ సంబంధాలు ఆరు దశాబ్దా లకు పైగా కొనసాగడం అపూర్వమైన విషయమని" వైఎంసిఏ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ప్రీస్ట్ లీ గ్రైస్ అన్నారు. జపాన్ తూర్పు ప్రాంతం వైజ్ మెన్ క్లబ్ ల నిర్వ హణలో సాయితమా వైఎంసిఏ నుంచి 8 మంది యువ సభ్యుల బృందం నగర పర్యటనకు విచ్చేసిన సందర్భంగా నారాయణగూడ లోని గ్రేటర్ హైదరాబాద్ వైఎంసిఏ గ్రౌండ్ లో వారు క్రీడాకారులతో ఉత్సాహంగా



పాల్గొన్నారు. జపాన్ బృందం కుసునోకి యోసెయి, మియురాయుతో, నినోమియా దాయితో, ఒకాతోవా, సానోరికో, తాచిబనదా మువా, నకగావా కెంతారో, తమేగాయి తెరుతద లీడర్ లను వైఎంసిఏ ప్రతినిధులు పూలమాల, శాలువాతో సత్కరించి అభినందించారు. ఇలాంటి సాంస్కృతిక పర్యటనలు వివిధ దేశాల ప్రజల మధ్య స్నేహ సంబంధాలను, మైత్రిని పెంపొందిస్తాయని వారు అన్నారు. జపాన్ లోని నగోయ నగరం గుడ్ విల్ రాయబారి డాక్టర్ జి.ఉపేందర్ రెడ్డి, జి. వసుంధర, వేమరాజు విజయ కుమార్ తదితరులు మాట్లాడుతూ.. పర్యటనలో బాగంగా జపాన్ ప్రతినిధులు బారతదేశ సంస్కృతిని, సంప్రదాయాలను, ప్రజల జీవన విధానాన్ని, విద్యా బోధనా పద్ధతులను అధ్యయనం చేస్తారని తెలిపారు. అలాగే చరిత్రాత్మక కట్టడాలను సందర్శిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ వైఎంసిఏ ప్రధాన కార్యదర్శి ప్రీస్ట్ లీ గ్రైయస్, డాక్టర్ బిజె వినయ స్వరూప్, హైదరాబాద్ క్లబ్ అధ్యక్షురాలు నిష్టల సుధామాల, బి.వి.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ కాలనీ వెంకట్వేశ్వరా స్వామి ఆలయ ఆర్చ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 21**
హన్మకొండ టీచర్స్ కాలనిలోని వెంకటేశ్వరా స్వామి ఆలయ ఆర్చ్ నిర్మాణానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆర్చ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, కాలనీ కమిటీ ప్రతినిధులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి ఎమ్మెల్యే ఆఫీస్ ముట్టడి కాంగ్రెస్ కార్యకర్తల దాడితో ఉద్రిక్తత

»పరస్పరం దాడి చేసుకున్న బిజెపి, కాంగ్రెస్ కార్యకర్తలు
»పోలీసులు రంగోలకి దిగడంతో అదుపులోకి పరిస్థితి

కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు గిరెడ్డి మహేందర్రెడ్డి ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి వచ్చారు. ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మహేందర్రెడ్డి కారును భాజపా కార్యకర్తలు ధ్వంసం చేశారు. అడ్డుకునే ప్రయత్నం చేసిన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో హైటెన్షన్ నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి మధ్య మాటల యుద్ధం ఉద్రిక్తతలకు దారితీసింది. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ నేత గిరిరెడ్డి మహేందర్ రెడ్డి ప్రయత్నించడంతో ఉద్రిక్తత ఏర్పడింది. ప్రభుత్వ, అరోరా కాలేజీ భూములను వెంకట రమణారెడ్డి కబ్జా చేశారని షబ్బీర్ ఇటీవల ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దీనికి స్పందించిన వెంకట రమణారెడ్డి.. ప్రభుత్వ కాలేజీ భూములు, శిశుమందిర్ పాఠశాల, అరోరా కాలేజీ విషయంలో కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలపై తాను చర్చకు సిద్ధమని తెలిపారు. కాంగ్రెస్ ప్రజలకు నిజాలు తెలియాల్సిన అవసరం ఉందని.. సాక్ష్యాధారాలతో చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాలు విసిరారు. ఈ నేపథ్యంలో శిశు మందిర్ వేదికపై బహిరంగ చర్చకు రెండు పార్టీలు సిద్ధమయ్యాయి. ఇరు పార్టీల నేతల సవాళ్లతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి క్యాంప్ ఆఫీసు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. క్యాంప్ ఆఫీసు నుంచి బయటకు రాకుండా ఎమ్మెల్యేను హౌస్ అరెస్టు చేశారు. మరోవైపు సవాలును స్వీకరించిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. మాజీ సర్పంచ్ గిరిరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. ఈ విషయం తెలిసిన బీజేపీ కార్యకర్తలు అక్కడకు చేరుకుని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి ముదరడంతో మహేందర్ రెడ్డి కారుపై బీజేపీ కార్యకర్తలు దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. కారును బోల్తా పడేశారు. దీంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇరు పార్టీల నేతలను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. పరిస్థితి అదుపు తప్పడంతో కాంగ్రెస్ నేత మహేందర్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# వైసిపి అధ్యక్ష బాధ్యతల నుంచి జగన్‌ను తప్పించండి

» జగన్‌ను తొలగిస్తే విపక్ష హోదా అయినా దక్కుతుంది
» మంత్రి టిజి భత్ సంచలన వ్యాఖ్యలు

వైసిపి ధ్యక్షుడిగా ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థానంలో కొత్త వ్యక్తిని ఎన్నుకుంటే.. 2029 ఎన్నికల్లో కనీసం ప్రతిపక్ష హోదా అయినా దక్కే అవకాశం ఉంటుందని మంత్రి టిజి భరత్ సూచించారు. వైసీపీ అధ్యక్షుడిని మార్చాలని భావిస్తున్న నాయకులకు తాను ఆర్థికంగా సహాయం చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నానని టీజీ భరత్ తెలిపారు. ఈ మేరకు వైసీపీ నేతలకు మంత్రి టీజీ భరత్ బంపరాఫర్ ప్రకటించారు. కర్నూలులో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జరిగిన తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై కూడా మంత్రి స్పందించారు. ఈ ఘటన వెనుక పలు కుట్రలు దాగి ఉన్నాయనే అనుమానం వ్యక్తం చేశారు. జగన్ తిరుపతికి వెళ్లి తన పాలనలో తప్పులు జరిగాయని అంగీకరించి, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద శ్రీవారిని క్షమాపణ కోరితే ఈ వివాదం ఇంత పెద్దది అయ్యేదే కాదని వ్యాఖ్యానించారు. ఇక రాష్ట్ర రాజకీయ భవిష్యత్తుపై కూడా టీజీ భరత్ ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం దీర్ఘకాలం అధికారంలో కొనసాగుతుందని, ఇటీవల ఒక ఐఏఎస్ అధికారి కూడా 2039 వరకూ కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని తనతో చెప్పారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతుందని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

